PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna
హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 245 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 07 రూ - 03/- శనివారం 31 ఆగస్టు 2024

## సిఎం రేవంత్‌ను కలిసిన వేములవాడ అర్చకబృందం




## త్వరలోనే జిల్లాల పర్యటనకు కేసీఆర్..!







- యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు
- హైదరాబాద్ బయట మరో జూపార్క్
- 'స్పీడ్' ప్రాజెక్టులపై సమీక్షలో సిఎం రేవంత్

# టిటిడి తరహాలో యాదగిరిగుట్ట అభివృద్ధి

**హైదరాబాద్,ఆగస్టు 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి నూతన విధానం రూపొందించాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. 'స్పీడ్' ప్రాజెక్టులపై సచివాలయంలో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ.. ఎకో, టెంపుల్ పర్యాటక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. హెల్త్ టూరిజంను అభివృద్ధి చేయాలని చెప్పారు. హైదరాబాద్ బయట మరో జూపార్క్ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. యాదగిరిగుట్ట అభివృద్ధిపై అధికారులకు సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. తితిదే బోర్డు మాదిరే యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆలయ అభివృద్ధిలో పెండింగ్ పనుల వివరాలు, భవిష్యత్ అవసరాల దృష్ట్యా చేపట్టాల్సిన చర్యలపై వివరాలు ఇవ్వాలని సూచించారు. ఆలయ రాజగోపురానికి బంగారు తాపడం పనులు వేగవంతం చేయాలన్నారు. ఆలయ అభివృద్ధి పనులు అర్ధాంతరంగా ఆపవద్దని స్పష్టం చేశారు. వైటీడీఏ, యాదగిరి గుట్టకు సంబంధించి పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, సీఎస్ శాంతి కుమారి, పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిన చంపై సోరెన్



**రాంచీ,ఆగస్టు 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి, జేఎంఎం నేత చంపై సోరెన్ బీజేపీలో చేరారు. శుక్రవారం రాంచీలో పార్టీ సీనియర్ నేతల సమక్షంలో ఆయన కమలం పార్టీలో చేరారు. చంపై సోరెన్‌కు జార్ఖండ్ బీజేపీ అధ్యక్షుడు బాబులాల్ మరాండీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ హాజరయ్యారు. చంపై సోరెన్ మాట్లాడుతూ.. 'ఈ రోజు నేను కొత్త అధ్యాయాన్ని ప్రారంభించాను. మొదట రాజకీయాల నుంచి పదవీ విరమణ పొందాలని అనుకున్నాను. తరువాత కార్మికులు, ప్రజల ఉత్సాహాన్ని చూసి రాజకీయాల్లో కొనసాగాలనుకున్నా.. మొదట ప్రజలకు సేవ చేయడానికి కొత్త సంస్థ ఏర్పాటు చేయాలనుకున్నా.. కానీ సమయ పరిమితులు, జార్ఖండ్‌లోని ప్రత్యేక డైనమిక్స్ కారణంగా, బీజేపీలో చేరాల్సి వచ్చింది..' అని చంపై సోరెన్ కాషాయ పార్టీలో చేరాలనే తన నిర్ణయాన్ని ప్రకటిస్తూ చెప్పారు.కాగా, ఇటీవల చంపై సోరెన్ సొంతపార్టీ జార్ఖండ్ ముక్తి మోర్చాపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ జేఎంఎంకు రాజీనామా చేశారు. ప్రాథమిక సభ్యత్వానికి, పార్టీలో అన్ని పదవులకు రాజీనామా చేసినట్లు లేఖ విడుదల చేశారు.

## కాంగ్రెస్‌లో బిఆర్ఎస్ విలీనం ఖాయం

- మరోమారు జోస్యం చెప్పిన బండి

**హైదరాబాద్,ఆగస్టు 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** బీఆర్ఎస్, కాంగ్రెస్ విలీనం ఖాయమని, త్వరలోనే అమెరికాలో అప్పగింతలు కాబోతున్నాయని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపించారు. అందుకే 38 మంది ఎమ్మెల్యేలున్నా బీఆర్ఎస్ రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేయకుండ పరోక్షంగా కాంగ్రెస్ కు సపోర్ట్ చేసిందని చెప్పారు. బీజేపీ కవితకు బెయిల్ ఇప్పించిందంటూ కాంగ్రెస్ ఆరోపిస్తోందని, సుప్రీంకోర్టుకు, బీజేపీకి ఏం సంబంధమని బండి ప్రశ్నించారు.



సుప్రీంకోర్టును ధిక్కరించేలా కాంగ్రెస్ వ్యాఖ్యలున్నాయి. అందుకే కోర్టు హెచ్చరించిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంతో తమ పార్టీ కార్యకర్తలు కొట్లాడితేనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, గడీల బద్దలు కొట్టిన చరిత్ర బీజేపీదేనని బండి అన్నారు. బీజేపీ కుటుంబ, అవినీతి పాలనకు వ్యతిరేకమని ఎట్టి పరిస్థితిలోనూ బీఆర్ఎస్ తో కలువబోదని చెప్పారు.

# శివాజీ భారీ విగ్రహం కూలిన ఘటన

## శిరసు వంచి క్షమాపణలు కోరిన ప్రధాని మోడీ



**ముంబయి,ఆగస్టు 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహారాష్ట్రలో ఛత్రపతి శివాజీ భారీ విగ్రహం కూలిన ఘటనపై విపక్షాలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నాయి. ఈ ఘటనపై తాజాగా ప్రధాని మోదీ క్షమాపణలు తెలియజేశారు. 'నేను ఇక్కడ దిగిన వెంటనే.. విగ్రహం కూలడంపై శివాజీకి క్షమాపణలు చెప్పాను. ఈ ఘటన వల్ల బాధకు గురైన వారికి నా క్షమాపణలు తెలియజేస్తున్నాను' అని వెల్లడించారు. 'ఛత్రపతి శివాజీ మహరాజ్‌ను తమ దైవంగా వివరాలు 2లో

# పేదల ఇళ్లపైకి బుల్‌డోజర్లు

- పాలమూరులో రోడ్డున పడ్డ 75 కుటుంబాలు
- వెంటనే ఆపాలని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేకు కెటిఆర్ సూచన



**హైదరాబాద్,ఆగస్టు 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పట్ల అత్యుత్సాహం ప్రదర్శిస్తున్న తీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పేదల ఇళ్లపైకి కాంగ్రెస్ ప్రభుత్వం బుల్డోజర్లు పంపుతుందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.మీరు చెప్పినట్లుగా, ఒకరి ఇంటిని కూల్చివేసి, వారి కుటుంబాన్ని నిరాశ్రయులుగా మార్చడం అమానవీయం, అన్యాయం అని మల్లికార్జున్ ఖర్గేను ఉద్దేశించి కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. పేదల ఇళ్లపైకి కాంగ్రెస్ ప్రభుత్వం బుల్డోజర్‌లు పంపుతుంది. రాష్ట్రం బుల్డోజర్ రాజ్యంగా మారకుండా సీఎంకు ఖర్గే సలహా ఇవ్వాలి. నోటీసులు ఇవ్వకుండా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో 75 ఇండ్లను కూల్చేశారు. ఈ 75 కుటుంబాల్లో దాదాపు 25 కుటుంబాలు వికలాంగులకు చెందినవి. రాష్ట్రంలో చట్టం, న్యాయ వ్యవస్థ పట్ల ధిక్కారం జరుగుతుంది అని కేటీఆర్ పేర్కొన్నారు.తెలంగాణను మరో బుల్‌డోజర్ రాజ్‌గా మారకుండా కాంగ్రెస్ ప్రభుత్వానికి సలహా ఇవ్వాలని కోరారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని 75 పేదల ఇళ్లను తెల్లవారుజామున 3 గంటలకు ఎటువంటి నోటీసులు లేకుండా కూల్చి వేశారు. నిన్న అక్రమంగా కూల్చివేసిన నిరుపేదల్లో 25 కుటుంబాలు శారీరక వికలాంగులు ఉన్నారు. ఆమోదయోగ్యమైన పద్ధతులు పాటించ కుండా, విధి విధానాలు లేకుండా అమలు చేసే చట్టం చట్టమే కాదు. అడ్డగోలుగా నిరుపేదలపైకి బుల్డోజర్ నడిపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి.. తెలంగాణను మరో బుల్డోజర్ రాజ్?గా మార్చకుండా ఆదేశాలు ఇవ్వండి' అని కేటీఆర్ సూచించారు.

# ప్రైవేట్ సెక్యూరిటీకి అండగా ఉంటాం

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క




# హుస్నాబాద్‌ను అన్ని రంగాల్లో ముందుంచుతాం..




# రిజర్వేషన్ అమలుపై టీజీపీఎస్సీకి హైకోర్టు నోటీసులు



# సిఎం రేవంత్‌ను కలిసిన వేములవాడ అర్చకబృందం



**హైదరాబాద్,ఆగస్టు 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన వేములవాడ ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఆలయ ఈవో వినోద్, స్థపతి వల్లినాయగం, ఈ ఈ రాజేష్, డీఈఈ రఘునందన్, ఆలయ ప్రధాన అర్చకులు ఉమేష్ శర్మ, తదితరులు ఉన్నారు. వేములవాడ ఆలయ విస్తరణకు బడ్జెట్లో రూ.50కోట్లు కేటాయించినందుకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఆలయ అర్చకులు, అధికారులు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ విస్తరణకు సంబంధించిన డిజైన్స్, నమూనాకు శృంగేరి పీఠం అనుమతి తీసుకోవాల్సి ఉందని సీఎంకు ఆలయ అర్చకులు తెలిపారు. వెంటనే వెళ్లి శృంగేరి పీఠం అనుమతి తీసుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## ఇంటర్ ప్రవేశాల గడువు 7 వరకు పొడిగింపు

**హైదరాబాద్,ఆగస్టు 30 (పిసిడబ్ల్యూ న్యూస్):**రాష్ట్రంలోని జూనియర్ కాలేజీల్లో ప్రవేశాలకు ఇంటర్మీడియట్ బోర్డు మరోసారి గడువు పొడిగించింది. సెప్టెంబర్ 7వ తేదీ వరకు ఇంటర్ ఫస్టియర్‌లో ప్రవేశాలకు గడువు పొడిగించినట్లు ఇంటర్ బోర్డు అధికారులు పేర్కొన్నారు. ఇదే చివరి అవకాశం అని, అర్హులైన విద్యార్థులు ఉపయోగించుకోవాలని అధికారులు తెలిపారు. ఇక ఇంటర్‌లో ప్రవేశం తీసుకోవాలనుకునే విద్యార్థులు ఇంటర్నెట్ మార్క్స్ మెమో, ఆధార్ కార్డు తప్పనిసరిగా దరఖాస్తుకు జతపరచాలి. ప్రొవిజినల్ అడ్మిషన్ పూర్తయిన తర్వాత కచ్చితంగా ఒరిజినల్ మెమోతో పాటు టీసీ సమర్పించాల్సి ఉంటుంది. ఇక ఇంటర్మీడియట్ బోర్డు చేత గుర్తింపు పొందిన కాలేజీల జాబితాను ఇంటర్మీడియట్ వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. అడ్మిషన్లు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు.

## త్వరలోనే జిల్లాల పర్యటనకు కేసీఆర్..!



**హైదరాబాద్,ఆగస్టు 30 (పిసిడబ్ల్యూ న్యూస్):**బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మరోమారు ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీ వల్ల రైతులు పూర్తిస్థాయిలో లబ్ధి పొందలేకపోయారని భావిస్తున్న కేసీఆర్.. ప్రజల్లోకి వెళ్లి రేవంత్ ప్రభుత్వాన్ని ఎండగట్టనున్నట్టు తెలుస్తోంది. అంతేకాదు, ఓటమి తర్వాత నిరాశలో కూరుకుపోయిన కేడర్‌లో ఉత్తేజం నింపేందుకు కూడా ఈ పర్యటన ఉపయోగపడుతుందని చెబుతున్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, లోక్‌సభ ఎన్నికల్లో దారుణ పరాభవం, ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ వంటి వాటితో బీఆర్ఎస్ పూర్తిగా నిరాశ నిస్పృహల్లో కూరుకుపోయింది. దీనికితోడు ఆ పార్టీ నేతలు, ఎమ్మెల్యేలు కొందరు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఉనికి కోసం బీఆర్ఎస్ పోరాడుతోంది. పార్టీ నేతలు హరీశ్‌రావు, కేటీఆర్ వంటి నేతలు ప్రజాక్షేత్రంలో ఉండి పోరాడుతున్నప్పటికీ పెద్దగా స్పందన రావడం లేదన్న అభిప్రాయం ఉంది. ఈ నేపథ్యంలో ఇన్నాళ్లూ ఎర్రవల్లిలోని ఫాంహౌస్‌కే పరిమితమైన కేసీఆర్ జిల్లాల పర్యటనకు రెడీ అయినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# శివాజీ భారీ విగ్రహం కూలిన ఘటన

(మొదటి పేజీ తరువాయి)

భావించేవారు ఈ ఘటనతో తీవ్ర వేదనకు గురయ్యారు. నా తలవంచి వారికి క్షమాపణలు చెబుతున్నా. మనకు ఈ దైవం కంటే గొప్పది ఏమీ లేదు‘ అని మోదీ మాట్లాడారు. శుక్రవారం మహారాష్ట్రలోని పాల్ఘర్‌లో పర్యటించిన సందర్భంగా ఆయన ఈ విధంగా స్పందించారు.ఛత్రపతి శివాజీ భారీ విగ్రహం కొద్దిరోజుల క్రితం కుప్పకూలిపోయింది. 35 అడుగుల ఎత్తున్న ఈ విగ్రహాన్ని గతేడాది డిసెంబరు 4న నౌకాదళ దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి మోదీ ఆవిష్కరించారు. రాష్ట్రంలో కురిసిన వర్షాల కారణంగానే విగ్రహం కూలినట్లు భావిస్తున్నామని, అసలు కారణాన్ని నిపుణులు త్వరలోనే వెల్లడిస్తారని అధికారులు తెలిపారు. కాగా, తొమ్మిది నెలలు కూడా పూర్తికాకుండానే విగ్రహం కూలిపోవడం పట్ల ప్రతిపక్షాలు మండిపడ్డాయి. రాష్ట్రప్రభుత్వానికి ప్రచారం మీద ఉన్న దృష్టి, నాణ్యత మీద లేదని దుయ్యబట్టాయి.



# హుస్నాబాద్‌ను అన్ని రంగాల్లో ముందుంచుతాం..

- ఉత్తర తెలంగాణలోనే ఎల్లమ్మ చెరువు కి మరింత పేరు ఉండేలా అభివృద్ధి చేస్తా
- హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు బండ్ టూరిజం స్పాట్‌గా అభివృద్ధి
- చేనేత వృత్తిదారులు ఆర్థికంగా ఎదగడానికి..
- గీతన్న - నేతన్న వేరు కాదు అభివృద్ధి చెందాలి
- హుస్నాబాద్ పట్టణ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్



**సిద్దిపేట జిల్లా,ఆగస్టు 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందు ఉండేలా అభివృద్ధి చేస్తానని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి తో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. హుస్నాబాద్ లో పద్మశాలి నగర్ లో 45 లక్షలతో పద్మశాలి సంఘం కమ్యూనిటీ హాల్ రీడింగ్ రూం నిర్మాణానికి శంఖు స్థాపన చేశారు.హుస్నాబాద్ ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. హుస్నాబాద్ ఎల్లమ్మ దేవాలయం వద్ద మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి పొన్నం సత్తయ్య గౌడ్ జ్ఞాపకార్థం భక్తుల వసతి మండపానికి భూమి పూజ చేసారు.85 లక్షలతో ఎల్లమ్మ చెరువు పార్క్ నిర్మాణం అభివృద్ధికి శంఖు స్థాపన చేశారు.హుస్నాబాద్ పట్టణంలో 45 లక్షలతో మినీ స్పోర్ట్స్ హాల్ నిర్మాణానికి శంఖు స్థాపన చేశారు.సిద్ధేశ్వర ఆలయం వద్దకు 20 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంఖు స్థాపన చేశారు. అంతకు ముందు ది హుస్నాబాద్ సహకార సంఘం. నూతన భవనంలో జరిగిన పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ ఎల్లమ్మ ఆలయం వద్ద ప్రజలకు ఇబ్బందులు కలగకుండా కాంపౌండ్ నిర్మాణం , వసతి రూంల నిర్మాణం , దేవాలయం ప్రాంగణం అభివృద్ధి చేయడానికి కార్యాచరణ సిద్ధం చేస్తున్నామన్నారు.మడలయ్య గుడికి త్వరలోనే శంఖు స్థాపన చేసుకుంటామని రెడ్డి సంఘం , మున్నూరు కాపు ,ముదిరిజ్ ,ముస్లిం మైనారిటీ , అంబేద్కర్ సంఘం ,హమాలీ సంఘాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందనీ త్వరలోనే శంఖుస్థాపన చేసి భవనాల నిర్మాణం ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఉత్తర తెలంగాణలోనే హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు కి మంచి పేరు ఉందని దానిని మంచి టూరిజం స్పాట్ గా అభివృద్ధి చేసుకుంటామని అక్కడ వాకింగ్ ట్రాక్ తదితర నిర్మాణాలు చేపడతామన్నారు.హుస్నాబాద్ ప్రభుత్వ పాఠశాల లో చదివేవారికి జాతీయ స్థాయిలో ఆడితే లక్ష రూపాయలు,రాష్ట్ర స్థాయిలో ఆడితే 50 వేలు అందిస్తామన్నారు. అంతకు ముందు పద్మశాలి సమావేశంలో పాల్గొనాలి నేతన్న గీతాన్న ఒకటేనని..వారి అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని తెలిపారు. నేతన్న బందుకు సంబంధించి పెండింగ్ లో ఉన్న 30 కోట్ల బకాయిలు చెల్లించామన్నారు. జీవో నెంబర్ 1 ద్వారా నేతన్నలు తయారుచేసిన వస్త్రాలు ప్రభుత్వమే కొనుగోలు చేసి పాఠశాల తదితర అవసరాలకు వాడుతున్నమన్నారు. సిద్ధిపేట జిల్లా కలెక్టర్ కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి మాట్లాడుతూ ప్రజా పాలన ద్వారా ప్రభుత్వం మరిన్ని పథకాలు అందిస్తుందన్నారు.అమ్మ ఆదర్శ కమిటీల పాఠశాలకు మౌలిక వసతులు కల్పించామన్నారు. హుస్నాబాద్ మున్సిపాలిటీ లో ఎల్లమ్మ చెరువు ,ఎల్లమ్మ బండ్ ,వైకుంఠ దామలు అభివృద్ధి చేస్తూ మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామన్నారు. ఆధ్యాత్మిక చారిత్రాత్మక నేపథ్యం కలిగిన ఎల్లమ్మ దేవాలయం రాష్ట్రస్థాయిలో ప్రముఖ దేవాలయాలలో ఒకటిగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం విశేష కృషి చేస్తుందన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందనీ కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ,అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ అనిత, కౌన్సిలర్లు , ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్ ,ఎమ్మార్వో, ఇతర అధికారులు, ముఖ్య నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 15 ఏళ్లుగా నత్తనడకన దేవాదుల ప్రాజెక్ట్

- దేవాదుల ప్రాజెక్టును సందర్శించిన మంత్రుల బృందం
- పంపింగ్ స్టేషన్‌ను పరిశీలించిన మంత్రులు
- ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితి.. పనుల పురోగతిపై సమీక్ష



**ములుగు,ఆగస్టు 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** 15 ఏళ్లుగా దేవదుల ప్రాజెక్ట్ నత్తనడకగా సాగుతోందని, 2026 మార్చి నాటికి పూర్తి చేసి, సోనియా గాంధీతో ప్రారంభిస్తామని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. 300 రోజుల పాటు నీటి ఎత్తిపోసేలా ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తాం అన్నారు.. పెండింగ్ బిల్ అన్ని క్లియర్ చేస్తాం అన్న మంత్రులు.. పొరుగు రాష్ట్రాలతో సత్ సంబంధాలతో ఉంది త్వరితగతిన ప్రాజెక్టు పనుల చేపడతాం అన్నారు. గత ప్రభుత్వం కేవలం పనులు చేశారు జేబులు నింపుకున్నారు కానీ ప్రజలకు లాభం జరగలేదు. లక్ష 80 వేల కోట్లు ఇరిగేషన్ శాఖ పైనా ఖర్చు చేసిన గత బిఆర్ఎస్ పాలకులు పనుల పేరుతో జేబులు నింపుకున్నరని అన్నారు. ప్రాజెక్టుల పని పేరుతో గత ప్రభుత్వా నేతలు దోచుకున్నారని విమర్శించారు. ములుగు జిల్లాలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం వద్ద దేవాదుల పంపింగ్ స్టేషన్ ను సందర్శించి, ప్రాజెక్టు ఇంటెక్ వెల్, పంప్ హౌస్ ను పరిశీలించారు. దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేయడంపై అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. 2025 డిసెంబర్ నాటికి దేవాదుల ప్రాజెక్టును అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. 2026 మార్చ్ లో సోనియాగాంధీ చేతుల మీదుగా ప్రాజెక్టును ప్రారంభిస్తామని మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. 38 టీఎంసీల నీరు ఎత్తిపోయడానికి ప్రాజెక్ట్ డిజైన్ చేశారని ప్రస్తుతం సమ్మక్క బ్యారేజ్ నిర్మాణం వల్ల 60 టీఎంసీల నీటిని ఎత్తిపోసే అవకాశం ఉందన్నారు మంత్రి ఉత్తమ్. సంవత్సరంలో 300 రోజులపాటు 60 టీఎంసీల నీటిని లిఫ్ట్ చేసి 5.57 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని అన్నారు. గత పది ఏళ్ల కెసిఆర్ హయంలో దేవాదుల ప్రాజెక్టు నిర్లక్ష్యానికి గురైందని, కమిషన్ల కక్కుర్తి కోసం కేసీఆర్ ప్రాజెక్టులను ఆగం చేశారని మంత్రి ఉత్తమ్. మండిపడ్డారు. ఇరిగేషన్ శాఖ అడ్డుపెట్టుకుని కేసీఆర్ దోపిడీకి తీరలేపారని ఫైర్ అయ్యారు. ప్రతి ప్రాజెక్టులోను వేలకోట్ల స్కాం జరిగిందని ఆరోపించారు. 1.81 లక్షల కోట్ల నిధులను ఇరిగేషన్ శాఖకు ఖర్చుచేసినా లక్ష ఎకరాలకు అదనంగా సాగునీరు ఇవ్వలేకపోయారన్నారు. 14 వేల కోట్ల బిల్లులు పెండింగ్ లో ఉంటే, 7వేల కోట్లను తమ ప్రభుత్వం రాగానే చెల్లించిందన్నారు. దేవాదుల ప్రాజెక్టు పెండింగ్ బిల్లులను సైతం తప్పనిసరిగా చెల్లిస్తామని, నిర్మాణ సంస్థలు ఎటువంటి భయం లేకుండా పనులను త్వరగా పూర్తి చేయాలని కోరారు. మరో వైపు దేవదుల ప్రాజెక్ట్ పనులు 15 ఏళ్లుగా నత్తనడకలో సాగాయి.3000 ఎకరాల భుసేకరణ చేయాల్సి వుంది. దీన్ని నవంబర్ 15 లోపు దీన్ని పూర్తి చేసి.. పనులను వేగంగా పూర్తి చేస్తాము రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఏదుర్కొంటున్న రైతులకు హామీ ఇచ్చిన మేరకు బూముల నష్టపరిహారం ఇస్తాము అని హామీ ఇచ్చారు. గోదావరి పరివాహక ప్రాంతంలో కట్టిన ప్రాజెక్టులతో ..ఉమ్మడి వరంగల్ జిల్లాతోబాటు. నల్గొండ,ఖమ్మం జిల్లాలకు పాక్షికంగా నీళ్లు అందుతాయి. కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక. దేవాదుల ప్రాజెక్ట్ కి పెద్ద పీట వేయడం జరుగుతుందన్నారు మంత్రి పొంగులేటి. 15 ఏళ్లుగా నత్తనడకలో దేవదుల ప్రాజెక్ట్ సాగుతోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. 3 లక్షల ఆయకట్టుకు 2026 సంవత్సరా లో ఇచ్చేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. దేవాదుల ప్రాజెక్ట్ ఇన్ డెప్త్‌గా పరిశీలన చేయడం జరిగిందన్నారు. 3000 ఎకరాల భూసేకరణ చేయాల్సి ఉందన్నారు. మంత్రుల పర్యటనలో పాల్గొన్న ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు మంత్రి ఉత్తమ దృష్టికి తీసుకెళ్లారు. వారందరూ సూచనలను పరిగణలోకి తీసుకుంటామని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. అతి త్వరలోనే ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఐదున్నర లక్షల ఎకరాలకు సాగునీరు అందించి సస్యశ్యామలం చేస్తామని అన్నారు. భూముల ధరలు పెరగడంతో భూ సేకరణ ఇబ్బందిగా మారిందని రాష్ట్రవ్యాప్తంగా ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణ కోసం ఐఏఎస్ అధికారిని నియమిస్తున్నామన్నారు. సమ్మక్క బ్యారేజ్ ఎన్ఓసి కోసం చత్తీస్గడ్ ప్రభుత్వంతో చర్చలు జరిపి త్వరలోనే సి డబ్ల్యూ సి నుండి అనుమతులు తెచ్చుకుంటామన్నారు. నిధుల కొరత ఉన్నప్పటికీ తెలంగాణ గ్రామీణ ముఖచిత్ర మార్చడమే లక్ష్యంగా ప్రాజెక్టును గురి చేసే విధంగా ముందుకెళ్తామన్నారు.

# ప్రైవేట్ సెక్యూరిటీకి అండగా ఉంటాం

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



**హైదరాబాద్,ఆగస్టు 30 (పిసిడబ్ల్యూ న్యూస్):**హైదరాబాద్‌ను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో నాలుగు లక్షల మంది ప్రైవేట్ ఏజెన్సీలు ఉన్నాయన్నారు. 1500 ఏజెన్సీలు పనిచెయ్యడం సంతోషమన్నారు. సెక్యూరిటీ ఏజెన్సీలు అనేక మందికి ఉపాధి కల్పించడం సంతోషమన్నారు. సెక్యూరిటీ సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం కూడా ఫిజికల్ సెక్యూరిటీలో పనిచేసే వారికి అండగా ఉంటుందన్నారు. కనీస వేతనం చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుం టుందని తెలిపారు. హైదరాబాద్ పోలీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెక్యూరిటీ సమ్మిట్ నగర ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలను పోలీస్ శాఖ ప్రోత్సహించాల న్నారు. నగరం అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో నగరానికి ప్రభుత్వం 10 కోట్లు బ్జడెట్‌లో కేటాయించిందని తెలిపారు. నగర ప్రజలకు భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందన్నారు. ప్రైవేట్ ఏజెన్సీలు అందరు తప్పకుండ లైసెన్స్‌లు తీసుకోవాలన్నారు. తెలంగాణలో ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశలు కల్పించాలని అన్నారు. అట్టడుగున ఉన్న ప్రజలను ఆదుకోవాలన్నారు. పోలీస్ శాఖ ప్రైవేట్ సెక్యూరిటీలపై దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# రిజర్వేషన్ అమలుపై టీజీపీఎస్సీకి హైకోర్టు నోటీసులు



**హైదరాబాద్,ఆగస్టు 30 (పిసిడబ్ల్యూ న్యూస్):**తెలంగాణ గ్రూప్ 1 పోస్టుల భర్తీ వ్యవహారంలో రిజర్వేషన్ల అమలుపై హైకోర్టు టీజీపీఎస్సీకి ప్రభుత్వానికి ఉత్తర్వులు జారీ చేసింది. రిజర్వేషన్ల అమలు చేస్తున్న విధానంపై వివరణ ఇవ్వాలంటూ తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు రాష్ట్ర ప్రభుత్వానికి ఈ మేరకు హైకోర్టు ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను సెప్టెంబరు 27వ తేదీకి వాయిదా వేసింది. టీజీపీఎస్సీ గ్రూప్-1 పోస్టుల భర్తీకి సంబంధించి జీవో 55కు సవరణ తీసుకువస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 29ను సవాలు చేస్తూ.. ఎం హనుమాన్‌తోపాటు మరో ముగ్గురు అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.దీనిని విచారించిన జస్టిస్ కె శరత్ ఇరువర్గాల వాదనలు విన్నారు. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు విని పిస్తూ.. గ్రూప్-1 మెయిన్స్ కు 1:50 నిష్పత్తిలో అభ్యర్థు ల ఎంపికకు సంబంధించి రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించలేదని అన్నారు. మొత్తం 563 పోస్టులకు జనరల్ కేటగిరీలో 209, ఈడబ్ల్యూఎస్ 49, బీసీ(ఏ) 44, బీసీ (బీ)37, బీసీ(సీ) 13, బీసీ(డీ) 22, బీసీ(ఈ) 16, ఎస్సీ 93, ఎస్టీ 52, క్రీడాకారులు 4, దివ్యాంగులు 24 పోస్టులు చొప్పున ఉన్నాయని పేర్కొన్నారు. ప్రతి కేటగిరీలో 1:50 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేయడంలో టీజీపీ ఎస్సీ నిబంధనలు పాటించ లేదని వ్యాఖ్యానించారు. తద్వారా రిజర్వుడు కేటగిరీ అభ్యర్థులకు అన్యాయం జరుగుతోందని కోర్టుకు వివరించారు. కొన్ని విభాగాల్లో 1:50 నిష్పత్తి దాటిందని పేర్కొ న్నారు. ఇది సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధమని న్యాయమూర్తికి వాదనలు వినిపించారు. పిటిషనర్ తరపు న్యాయ వాది వాదన లను విన్న న్యాయమూర్తి వివరణ కోరుతూ ప్రభు త్వానికి, పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు నోటీసులు జారీ చేశారు.

## మంత్రులతో కలిసి దేవాదుల ఎత్తిపోతలు ప్రాజెక్ట్‌ను, పరిసర ప్రాంతాలను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరిశీలన

● మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి స్వాగతం పలికిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల పరిధిలోని తుపాకులగూడెం లోని చొక్కారావు దేవాదుల ఎత్తిపోతలు ప్రాజెక్ట్ సమీక్ష సమావేశానికి విచ్చేసిన నీటి పారుదల ఆయాకట్టు అభివృద్ధి శాఖల మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పంచాయతీ శాఖ, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసుర్య (సీతక్క) ను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కలిసి బొకే ఇచ్చి స్వాగతం పలికిన అనంతరం సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మంత్రి తో ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులతో కలిసి చొక్కా రావు దేవాదుల ఎత్తిపోతలు ప్రాజెక్ట్ పరిసర ప్రాంతాలను పరిలించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే సమీక్షలో మాట్లాడుతూ.. వర్ధన్నపేటలోని కోణాలచలం కెనాల్ మరమ్మతు చేస్తే నా వర్ధన్నపేట నియోజకవర్గానికి 3వేల ఎకరాల ఆయాకట్టుకు నీళ్లు అందుతాయని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని మంత్రి కి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు, దొంతి మాధవరెడ్డి, హనుమామండ్ల యశ్వసిని ఝాన్సి రెడ్డి, భూక్యా మురళీ నాయక్, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రారామ్ రెడ్డి, నీటి పారుదల ముఖ్య కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఇంజనీరింగ్ చీఫ్ అనిల్ నీటి పారుదల అధికారులు, కలెక్టర్లు, పోలీస్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాథమిక పాఠశాల పున ప్రారంభం: మంత్రి సీతక్క...



**ములుగు జిల్లా/ కనాయిగూడెం/ ఆగస్టు30 (పిసిడబ్ల్యూ న్యూస్):** శుక్రవారం ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం లోని గిరిజన ప్రాథమిక పాఠశాలను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఐటి డి.ఏ.పి.ఓ చిత్ర మిశ్రాతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ తుపాకులగూడెం లోని గిరిజన ప్రాథమిక పాఠశాల 2001-2002 వరకు నడిచిందని,అప్పుడు పని చేసిన ఉపాధ్యాయులు బదిలీల్లో వెళ్ళిపోతే అప్పటి నుంచి స్కూల్ క్లోజ్ చేయబడినదని తెలిపారు. ఇక్కడి పిల్లలు పక్కనే ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతునందున గ్రామస్తులు మా గ్రామంలో పాఠశాల కావాలని కోరారని అందుకే పక్కనే ఉన్న TWUPS స్కూల్ నుండి ఇద్దరు ఉపాధ్యాయులను నియమించి పాఠశాల కొనసాగిస్తున్న మని మంత్రి తెలిపారు. పాఠశాల భవనం నకు పెయింటింగ్ వేయించాలని,కిటికీలకు మెష్ ఏర్పాటు చేయించాలని సంబంధిత అధికారులకు మంత్రి ఆదేశించారు.అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. నూతనంగా టాయిలెట్ కట్టించాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ కె. సత్య పాల్ రెడ్డి,మండల ప్రత్యేక అధికారి, తహసిల్దార్, ఎం.ఈ.ఓలు పాల్గొన్నారు.

## గంజాయి మాదకద్రవ్యాలు నిర్మూలించేందుకు పోలీస్ అధికారులకు అవగాహన కార్యక్రమం

**మహబూబాద్ జిల్లా, ఆగస్టు30(పిసిడబ్ల్యూన్యూస్):** తెలంగాణ నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ టౌన్ పోలిస్ స్టేషన్ కాన్ఫరన్స్ హాల్ లొ గంజాయి మాధకద్రవ్యలు నిర్మూలించేందుకు జిల్లా పరిధిలో పోలీస్ అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.నార్కోటిక్ డిఎస్పీ సైదులు నార్కోటిక్ ఇన్స్పెక్టర్ అధికారులకు తగు సూచనలు చేసారు. నార్కోటిక్ డిఎస్పీ సైదులు మాట్లాడుతూ గంజాయి కేసులో నిందితులకు శిక్ష పడే విధంగా దర్యాప్తు పూర్తి చేయాలనీ అన్నారు.గంజాయి జోలికి పోవాలంటే నిందితులకు భయం కలగాలి అని అన్నారు.అంతేకాకుండా జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కలిగేలా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణా వాడకంపై చాలా కఠినంగా వ్యవహరిస్తుందని డిఎస్పీ అన్నారు.




## కలెక్టర్‌ను కలిసిన ఎంపీ డా. కడియం కావ్య..



**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి ని శుక్రవారం రోజు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్ కు ఎంపీ డా. కడియం కావ్య పూల మొక్కను అందజేసారు.వరంగల్ జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు మరియు కేంద్రం నుండి రావాల్సిన నిధులతో పాటు జిల్లా అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై కలెక్టర్ తో ఎంపీ కూలంకషంగా చర్చించారు. ప్రధానంగా వరంగల్ మామునూరు విమానాశ్రయ ఏర్పాటు ప్రతిపాదనల ప్రగతిని గురించి ఎంపీ, కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. వరంగల్ చరిత్రక ప్రాశస్త్యాన్ని ప్రస్ఫుటం చేసే నిర్మాణాల పరిరక్షణ విషయంలో పురావస్తు శాఖ తీసుకోబోయే చర్యల గురించి ఈ సందర్భంగా కలెక్టర్ డా.కావ్య కు వివరించారు. ప్రాధానంగా వరంగల్ కోట ప్రాంతంలో కాకతీయుల కాలం నాటి జీర్ణావస్థలో ఉన్న కట్టడాల పునర్ వైభవం దిశగా ఇప్పటికే చేపట్టిన కార్యచరణను కూడా కలెక్టర్ వివరించారు. నగరం చుట్టూ విస్తరించే గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రతిపాదనల గురించి రూపొందించిన బ్లూ ప్రింట్ పై కలెక్టర్, ఎంపీ డా. కడియం కావ్యకు వివరించారు.

## నేటి నుంచి సెప్టెంబర్ 17 వరకు గణపతి నవరాత్రి ఉత్సవాలు..




**హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 30 (పీసీడబ్ల్యూ న్యూస్):** జాతీయ రహదారికి 500 మీటర్ల సమీపంలో ఉన్నటువంటి కాజీపేట తెలంగాణ గణపతిగా బాసులుతున్న స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో ఆగస్టు 31వ తేదీ నుండి సెప్టెంబర్ 17వ తేదీ వరకు గణపతి నవరాత్రి ఉత్సవాలు అనగా 16 రోజుల పాటుగా, సోడాషాంఘిక దీక్షతో నిర్వహిస్తున్నట్టుగా దేవాలయ వైదిక కార్యక్రమ నిర్వాహకులు అయినవోలు రాధాకృష్ణ శర్మ, దేవాలయ పరిపాలన నిర్వాహకులు అయినవోలు సాయి కృష్ణ శర్మ తెలిపారు రానున్న గణపతి నవరాత్రులలో విశేషంగా ప్రత్యేక పూజలు ఏడవ తేదీన వినాయక చవితి పూజలు పదవ తేదీన స్వామివారికి లక్ష గరిక పూజ 11వ తేదీన నాలుగు ఫీట్ల పై పసుపు గౌరమ్మతో జేష్ఠ దేవి పూజలు 13వ తేదీన సామూహిక కుంకుమ పూజలు 16వ తేదీన విశేష శ్వేతార్క మహా కల్యాణ మహెూత్సవాన్ని నిర్వహిస్తామని, ప్రతిరోజు ఆ యొక్క తిథి వార నక్షత్రం నీ అనుసరించి ప్రతిరోజు ఉదయం 6 గంటలకు విశేష అభిషేకం 8 గంటలకు పట్టు వస్త్రాలతో ఆది గణపతి అలంకరణలు ప్రతిరోజు ఉదయం 10 గంటలకు హెూమ కార్యక్రమలు పగలు 11 గంటలకు విశేష ప్రత్యేక పూజ కార్యక్రమాలు సాయంత్రం 6 గంటలకు సహస్ర లడ్డూల సహస్రనామార్చన పూజ సాయంత్రం 6 గంటల 30 నిమిషాలకు సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలు మరియు ప్రముఖులచే ఉపన్యాస కార్యక్రమాలు సాయంత్రం ఏడు గంటల 30 నిమిషాలకు రాజ దర్బారు సేవ మరియు ప్రతిరోజు మధ్యాహ్నము రాత్రి వేళల్లో అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తామని తెలిపారు. తెలంగాణ సంస్కృతిని కాపాడే బోనాల పండుగ ఒగ్గు పూజలు శాకాంబరి అలంకరణ ఏకాహం తాంత్రిక పూజలు సూర్య షష్టి పూజ ఋషి పంచమి పూజలు వామన జయంతి పూజలు మధునానంద ధార్మిక సేవ పరిషత్ హైదరాబాద్ వారిచే మహన్యాస పూర్వక శత్రుద్రాభిషేకం, లక్ష గణపతి మూలమంత్ర గణేష యాగం ఇలా విశేష పూజా కార్యక్రమాలు తెలిపారు కావున భక్తులు ఈ 16 రోజులపాటు నిర్వహిస్తున్న టువంటి పూజల్లో పాల్గొనవలసిందిగా కోరారు.62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, దేవాలయ ఇన్చార్జిలు తుమ్మ శ్రీనివాస కమటాల భాస్కరరావు దేవులపల్లి సదానందం రాజమోహన్ రాజిరెడ్డి అరుణ్ రెడ్డి అమర్నాథ్ తిగుల్ల శ్రీనివాస్ శర్మ తదితరులు దేవాలయ సిబ్బంది మేనేజర్ లక్క రవి అసిస్టెంట్ మేనేజర్ దుర్గం సుధీర్ పిఆర్వో మణిదీప్ ఎలక్ట్రికల్ మేనేజర్ వలపదాసు శ్రీనివాస్ గంట శ్రీనివాసరావు పద్మ కవిత హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వచ్చే నెలలో సభ్యత కార్యక్రమం

● చిట్యాల మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్

**చిట్యాల, ఆగస్టు 29(పీసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగిందిఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ జిల్లా అధ్యక్షుడు కన్నం యోగదిశ్వర్ బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ వైస్ చైర్మన్ నాగపురి రాజమౌళి గౌడ్ విచ్చేసి మాట్లాడుతూ జాతీయ పార్టీ ఆదేశానుసార చిట్యాల మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం వచ్చే నెల రెండో తారీఖున ప్రారంభం కాబోతుంది కావున మనందరం కూడా అధిక సంఖ్యలో మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించాలని అన్నారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రజల కోసం భారతీయ జనతా పార్టీ ఎప్పుడైనా కూడా ప్రజల తరఫున నిలబడే ఏకైక పార్టీ ఏదైనా ఉంది అంటే అది భారతీయ జనతా పార్టీ మాత్రమేనని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గుండ సురేష్ సుద్దాల వెంకన్న బిజెపి మండల ప్రధాన కార్యదర్శి శ్రీపెల్లి అనిల్ మండల ఉపాధ్యక్షులు గజనాల రవీందర్ మండల కార్యదర్శి నల్ల శ్రీనివాసరెడ్డి మహిళా మోర్చా మండల నాయకురాలు పూర్ణ అధ్యక్షులు మైదామ్ శ్రీకాంత్ ఎస్ టి మోర్చా జిల్లా నాయకులు ప్రభాకర్ అనుపమహేష్ గోపగాని రాజు రాజు గుండ మణికుమార్ ర్యాకం శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



## పరకాల-అంబాల బస్సు సర్వీసులు పునరుద్ధరణ



**పరకాల, ఆగస్టు 30 (పీసీడబ్ల్యూ న్యూస్):** నేటి నుండి పరకాల-అంబాల వయా: కంటాత్మకూర్ మీదుగా సర్వీసులు పునరుద్ధరిస్తున్నట్లు పరకాల డిపో మేనేజర్ రవిచందర్ ఒక ప్రకటనలో తెలిపారు. కంటాత్మకుర్ వాగు మీద ఉన్న బ్రిడ్జి మరమ్మత్తు పనులు పూర్తయి.. వెళ్లేందుకు అనుగుణంగా ఉన్నందున సర్వీసులు పునరుద్ధరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు శనిగరం మీదుగా నడిచిన బస్సులు నేటి నుండి వయా: ధర్మారం, కంటాత్మకూర్, గునిపర్తి, అంబాల, కేయూ క్రాస్, పెద్దమ్మ గడ్డ, ములుగు రోడ్డు మీదుగా హనుమకొండకు ప్రతి 30 నిమిషాలకు ఒక బస్సు తిరుగుతుందని, ప్రయాణికులు గమనించగలరని డిపో మేనేజర్ రవిచందర్ తెలిపారు.

## తండ్రి పై గొడ్డలితో దాడి చేసిన కొడుకు అరెస్ట్

**సీరోల్, ఆగస్టు 30(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలం చింతపల్లి గ్రామా శివారు కొత్త తండాకి చెందిన బాణోతు స్వామి అనే వ్యక్తి మంగళవారం రోజున మధ్యాహ్నం 02.30 గంటలకు బాణోత్ స్వామి అనే వ్యక్తికి తన తండ్రి భానోత్ భీమాకు జరిగిన భూమి తగాదా విషయములో స్వామి తన తండ్రిని గొడ్డలితో నరికి గాయపరిచాడు.శుక్రవారం రోజున ఉదయం 10.00 గంటలకు నిందితుడుని అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపినట్టు సీరోల్ ఎస్ఐ సిహెచ్ నగేష్ తేలిపారు.

## టి-పిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావుని కలిసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ



**హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 30 (పీసీడబ్ల్యూ న్యూస్):** టి-పిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావుని, ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ వారి నివాసం నందు మర్యాద పూర్వకంగా కలిసి ఆప్యాయంగా పలకరించారు. అనంతరం ఇటివల సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సి వర్గీకరణ తీర్పు, తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, నాయకులు, ఎమ్మార్పీఎస్ నేతలు ఉన్నారు.

## పదో తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించాలి: కలెక్టర్

**కరీంనగర్ టౌన్, ఆగస్టు 30(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ విద్యా సంవత్సరంలో పదో తరగతి విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా, ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రధానోపాధ్యాయుల సన్నద్ధత సమావేశం నిర్వహించారు, ఉత్తీర్ణత సాధించడం కోసం ప్రధానోపాధ్యాయులు ముందు నుంచే ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలని అన్నారు, సమయానికి ముందే సిలబస్ పూర్తి చేసి రివిజన్ చేయించాలని సూచించారు.



# బీఎస్ఎన్ఎల్‌లో 150 రోజుల వ్యాలిడిటీతో అదిరిపోయే ప్లాన్




**కరీంనగర్ టౌన్, ఆగస్టు 30(పిసిడబ్ల్యూ న్యూస్):** బీఎస్ఎన్ఎల్ నుంచి అదిరిపోయే ఆఫర్లను కస్టమర్ల కోసం తీసుకోవచ్చింది, రూ. 397 ప్రీపెయిడ్ రీఛార్జ్ ప్లాన్ కింద 5 నెలలపాటు ఉచిత కాలింగ్ రోజుకు 2జీబీ డేటా, 100 ఎస్ఎంఎస్‌ల ప్రయోజనాలు ప్రైవేటు టెలికం సంస్థలు టారిఫ్ రేట్లు పెంచడంతో బీఎస్ఎన్ ఎల్ ఆఫర్లకు పెరిగిన ఆదరణ ప్రైవేట్ టెలికం ఆపరేటర్లు అయిన రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్, వీ (వొడాఫోన్ ఐడియా) ఇటీవల మొబైల్ టారిఫ్ రేట్లను గణనీయంగా పెంచిన విషయం తెలిసిందే. దీంతో ప్రభుత్వరంగ ఆపరేటర్ అయిన బీఎస్ఎన్ఎల్ వైపు కస్టమర్లు చూస్తున్నారు. ఇప్పటికే లక్షలాది మంది కస్టమర్లు బీఎస్ఎన్ఎల్‌లోకి పోర్ట్ అయ్యారంటూ కథనాలు కూడా వెలువడుతున్నాయి. ఇక మరింత మంది కస్టమర్లను ఆకట్టుకునేందుకు కంపెనీ ఆకర్షణీయమైన ప్లాన్లను అందుబాటులోకి తీసుకొస్తోంది. ఈ మేరకు రూపొందించిన ప్లాన్‌లో ఒక ఆఫర్ ఆకర్షణీయంగా ఉంది.

# ఎమర్జెన్సీ సినిమాను వెంటనే బ్యాన్ చేయాలి...




**కరీంనగర్, ఆగస్టు 30(పిసిడబ్ల్యూ న్యూస్):** ఎంపి కంగనా రనౌత్ దర్శకత్వం వహించి నిర్మించిన ఎమర్జెన్సీ సినిమా సిక్కుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉందని సిటీ కాంగ్రెస్ అధికార ప్రతినిధి సర్దార్ దన్నసింగ్ ఆధ్వర్యంలో ఏసిపి నరేందర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా దన్నసింగ్ మాట్లాడుతూ ఈ సినిమాలో సిక్కుల చరిత్రను తప్పుగా చూపించడమే కాకుండా సిక్కులను తీవ్రవాదులుగా మరియు విభజన వాదులుగా చూపించారని అనేక సిక్కు వ్యతిరేక దృశ్యాలు ఉన్నాయని వెంటనే ఈ సినిమా బ్యాన్ చేయాల్సిందిగా ఏసిపీని కోరామని అన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ రెహమాన్, కిషన్ సింగ్, ఆమేర్, జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ అసెంబ్లీ ఇంచార్జీగా సుక్క దయానంద్

**● నియమించిన బిఎస్‌పి జిల్లా అధ్యక్షులు బానోతు రవీంద్ర నాయక్**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, ఆగస్టు 30,(పిసిడబ్ల్యూ న్యూస్):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ రెండోసారి మేడ్చల్ అసెంబ్లీ ఇన్చార్జిగా సుక్కా దయానంద్ ను నియమిస్తు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు బానోతు రవీంద్ర నాయక్ నియామక పత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బి ఎస్ పి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఇంచార్జి సీనియర్ నాయకులు గౌడ సుదర్శన్, సుల్తాన్ రఘు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రవల్లి మల్లేశం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి కస్తుర్తి శ్రీహరి, పాల్గొన్నారు.



# బద్దంపల్లి శివారులో ఇసుక డంపు స్వాధీనం

**● పోలీస్ రెవెన్యూ జాయింట్ ఆపరేషన్**



**మొగుళ్లపల్లి, ఆగస్టు 30(పిసిడబ్ల్యూ న్యూస్):** మొగుళ్లపల్లి మండలం కోర్కిషాల గ్రామ పంచాయతీ పరిధిలోని బద్దం పల్లె శివారులో గుర్తుతెలియని వ్యక్తులచే చట్ట విరుద్ధంగా ఇతర ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధంగా ఉన్న సుమారు 25 ట్రిప్పుల ఇసుక డంపును మొగుళ్ళపల్లి పోలీసులకు మరియు రెవెన్యూ అధికారులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు మొగుళ్లపల్లి తహసిల్దార్ జె సునీత ఆదేశాల మేరకు శుక్రవారం "ఇసుక డంపు "ను గుర్తించి స్వాధీనం చేసుకోవడం జరిగింది జిల్లా ఉన్నతాధికారుల సూచనల మేరకు అట్టి ఇసుక డంపును ఇతర ప్రాంతాలకు తరలిపోకుండా కోర్కిశాల పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ కు అప్పగించడం జరిగింది అని మొగుళ్ళపల్లి తాసిల్దార్ జె సునీత మరియు ఎస్సై బి అశోక్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ సురేందర్ రెడ్డిలు తెలిపారు మొగుళ్ళపల్లి వాగుల నుండి అనుమతి లేకుండా ఇసుక తరలించడం నేరమని పోలీసు రెవెన్యూ అధికారులు "నిఘా" కట్టుదిట్టం చేసి పర్యవేక్షిస్తుంటారని పోలీసు మరియు రెవెన్యూ అధికారులు ఈ సందర్భంగా తహసిల్దార్ జె సునీత హెచ్చరించారు, ఈ ఆపరేషన్ లో మొగుళ్లపల్లి హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ ఆర్ ఐ సురేందర్ రెడ్డిలు పాల్గొన్నారు.

# న్యూ ఉస్మాన్ సెట్ షాపింగ్ కాంప్లెక్స్ కబ్రిస్తాన్ ఆవరణములో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు వెంటనే చేయాలి

**● అధ్యక్షులు ముజాహిద్ హుస్సేన్...**



**హుజూరాబాద్, ఆగస్టు30(పిసిడబ్ల్యూ న్యూస్):** శుక్రవారం రోజు జామే మస్జిద్ ఈద్గా ఖబరస్థాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు మహమ్మద్ అబ్దుల్ రఫీక మహమ్మద్ హబీబ్ మహమ్మద్ బాబా తాజుద్దీన్ ఇర్ఫాన్ మహమ్మద్ అహ్మదుల్లా ఖాన్ మొహమ్మద్ అంజద్ మహమ్మద్ మహ్మద్ ఇమ్రాన్ ఖాన్ మహమ్మద్ ఫయాజుద్దీన్ సయ్యద్ జమీల్ అహ్మద్ మహమ్మద్ యాసిన్ ఖాన్ ఆధ్వర్యంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ శ్రీమతి రాధిక మున్సిపల్ కమిషనర్ ఏ సమ్మయ్య లకు కలిసి హుజురాబాద్ జామియా మసీద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో ముస్లింలకు సంబంధించిన సమస్యలను ఏ టు జెడ్ మెడికల్ షాప్ ముందు గల డ్రైనేజ్ పూర్తిగా చెడిపోయింది కనుక దాన్ని పూర్తిస్థాయిలో కొత్తగా వెంటనే నిర్మాణం చేపట్టాలని మిషన్ భగీరథ నల్ల కలెక్షన్ ఈద్గా ఆవరణములో వెంటనే ఏర్పాటు చేయాలని న్యూ ఉస్మాన్ సెట్ షాపింగ్ కాంప్లెక్స్ మధ్యలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు వెంటనే చేయాలి కబ్రిస్తాన్ అవరణములో సెంట్రల్ లైటింగ్ వెంటనే ఏర్పాటు చేయాలని ఈద్గా అవరణంలో ఉన్న ముస్లిం కబ్రిస్తాన్ లో మరణించిన ముస్లిం సమాధులపై పెరిగిన గడ్డిని పిచ్చి మొక్కలను మునిసిపల్ కార్మికులచే వెంటనే తొలగించాలని పిచ్చి మొక్కలు గడ్డి పై పెరగనట్టు స్ప్రే చేయించాలని ఉస్మాన్ సెట్ షాపింగ్ కాంప్లెక్స్ చుట్టూ బీచింగ్ పౌడర్ వెంటనే చెల్లించాలని ఈ సమస్యలను అన్నిటిని వెంటనే హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ రాధిక మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య తోపాటు మున్సిపల్ కౌన్సిలర్ అందరూ చొరవ తీసుకొని ఈ సమస్యలన్నిటినీ వెంటనే పరిష్కరించాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మహమ్మద్ హబీబ్ మహమ్మద్ అబ్దుల్ రఫీ మహమ్మద్ అహ్మదుల్లా ఖాన్ మహమ్మద్ బాబా తాజుద్దీన్ ఇర్ఫాన్ మహమ్మద్ అంజ ద మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్ ఫయాజుద్దీన్ మహమ్మద్ యాసిన్ ఖాన్ సయ్యద్ జమీల్ అహ్మద్ మహమ్మద్ రియాజ్ అలీ తదితరులు హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ కమిషనర్ పాలకవర్గానికి జామియా మసీద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అసోసియేషన్ పక్షాన మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కమిటీ సభ్యులు ఒక రిప్రజెంటేషన్ అందజేసినారు.

# కొమ్మునేని నారాయణ సేవలు మరువలేనివి...

**● కుటుంబాన్ని పరామర్శించిన జడ్పీ మాజీ చైర్ పర్సన్ దావ వసంత**



**జగిత్యాల జిల్లా/బుగ్గారం/ఆగస్టు 30(పిసి డబ్ల్యూ న్యూస్):** ఇటీవల మృతి చెందిన జగిత్యాల జిల్లా గోవులాపూర్ మాజీ సర్పంచ్ కొమ్ము నేని నారాయణ సేవలు మరువలేనివని జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. నారాయణ కుటుంబాన్ని జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావ వసంత – సురేష్ తో పాటు పలువురు ప్రముఖులు పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. నారాయణ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. నారాయణ అకాల మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. నారాయణ చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ ఆయన ఆత్మ శాంతించాలని కోరారు. సీనియర్ న్యాయవాది రాచకొండ శ్రీరాములు, మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు వోడ్నాల రాజశేఖర్, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, జగిత్యాల మున్సిపల్ మాజీ కౌన్సిలర్ లైశెట్టి వెంకట్, తరుణ్, బుగ్గారం మాజీ సర్పంచ్ మసర్తి రాజిరెడ్డి, బుగ్గారం మున్నూరు కాపు సంఘం ప్రధాన కార్యదర్శి దసర్తి పూర్ణ చందర్, బీర్ పూర్ తిరుపతి, మసర్తి బుచ్చన్న, దండికే తిరుపతి తదితరులున్నారు.



# కేసీఆర్‌పై ద్వేషంతో.. రైతుల నోట్లో మట్టికొడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**● మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్...**




**కరీంనగర్ రూరల్, ఆగస్టు30(పిసిడబ్ల్యూ న్యూస్):** శుక్రవారము రోజున మానకొండూర్ బీ.ఆర్.ఎస్, పార్టీ జిల్లా అధ్యక్షులు జీవి.రామకృష్ణ రావు క్యాంప్ ఆఫీస్ లో జరిగిన సమావేశంలో పలు అంశాల పైన చర్చలు జరుగాయి. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం పంపులను ఆన్ చేస్తే మళ్లీ రైతులకు కేసీఆర్ పేరు గుర్తుకు వస్తుందని మోటార్లు ఆన్ చేయకుండా వదిలేస్తున్నారుజూలై,ఆగస్టు మాసాల్లో రోజుకు 10 లక్షల క్యూసెక్కుల నీళ్లు వృధాగా పోయి సముద్రంలో కలిశాయి. నేడు కూడా మేడిగడ్డ వద్ద 1.75లక్షల క్యూసెక్కుల నీళ్లు వృధాగా వెళ్లి సముద్రం పాలవుతున్నాయి. 35వేల క్యూసెక్కుల నీళ్లు ప్రవాహం ఉన్నా కూడా మేదిగడ్డ బ్యారేజ్ గేట్లు మూయకున్న కూడా కన్నెపల్లి పంప్ హౌస్ ద్వారా నీళ్లను ఎత్తిపోయవచ్చని నీటిపారుదల అధికారులే చెబుతున్నారు. వర్షాలు లేక కరీంనగర్ ఎల్ఎండి డ్యాం ఇప్పటి నిండలేదు...ప్రభుత్వం కనీసం ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నీళ్లను ఎత్తిపోసి మధ్యమానేరులోకి ఎత్తిపోసి అక్కడి నుంచి ఎల్ ఎండిలోకి విడుదల చేస్తే, కాకతీయ కెనాల్ ద్వారా తిమ్మాపూర్, మానకొండూర్, శంకరపట్నం, ఎల్కతుర్తి, కమలాపూర్, హుజురాబాద్, వరంగల్, హన్మకొండ, తొర్రూర్ వరకు నీళ్లు ఇచ్చే అవకాశం ఉంటుంది. నీటి ఎత్తిపోతలపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు స్పందించాలితమ్మిడిహెట్టి దగ్గర ప్రాజెక్టు నిర్మాణం చేసేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం కొర్రీలు పెడితేనే కాళేశ్వరం ప్రాజెక్టు రీ డిజైన్ చేసి మేడిగడ్డ వద్ద నిర్మాణం చేయడం జరిగింది కాళేశ్వరం రీ డిజైన్ చేసినప్పుడు కాంగ్రెస్ నాయకులు,తెలంగాణ సమస్యలు తెలంగాణ కళ్ళతో చూస్తేనే అర్థం అవుతుంది. మేడిగడ్డ వద్ద నిత్యం నీటి ప్రవాహం ఉంటుంది కాబట్టి ఇంజనీ రింగ్ అధికారుల సూచన మేరకు అక్కడ బ్యారెజి నిర్మాణం చేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాల వల్లనే మధ్యమానేరు, లోయర్ మానేరు ఎండిపోతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం కన్నెపల్లి పంపు హౌస్ ద్వారా నీళ్లు ఎత్తిపోతలను ప్రారంభించాలి కన్నెపల్లి పంపులు ఆన్ చేసి లోయర్ మానేరు నింపితే సూర్యాపేట వరకు చెరువులు నింపే వీలుంటుందిఇరిగేషన్ అధికారు లు నేషనల్ డ్యాం సేఫ్టీ అధికారులకు లేఖలు రాసిన ఫలితం లేదని చెబుతున్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీలు ఈ అంశంపై స్పందించాలిఎల్లంపల్లి ద్వారా నీళ్లను ఎత్తిపోసి లోయర్ మానేరు నింపాలి. నవంబర్ నెలలో వరి పొలాలకు నీళ్లు ఎక్కువ అవసరం ఉంటుంది.. వెంటనే నీళ్లు విడుదల చేసి చెరువులు, కుంటలు నింపాలితెలంగాణ మంత్రులు, ఎంపీలు నేషనల్ డ్యాం సేఫ్టీ అధికారుల వద్దకు వెళ్లి సమస్య పరిష్కారం కోసం మాట్లాడాలికానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం పంతానికి పోయి నీళ్లు ఎత్తిపోయడం లేదుయాసంగి పంటకు అసలు నీళ్లు వస్తాయో లేదో అని రైతులు ఆగం అవుతున్నారు కేసీఆర్‌కు పేరు ప్రతిష్ఠలు వస్తాయనే కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం(కన్నెపల్లి) పంపు హౌస్ మోటార్లు ఆన్ చేయడం లేదు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి.రామకృష్ణ రావు, మాజీ మేయర్ రవిందర్ సింగ్, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ జడ్పీటీసి శేఖర్ గౌడ్, కెడిడిసిసి.,డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, జక్కుల నాగరాజు యాదవ్, అశోక్ రెడ్డి, అంజి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**- సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా జిందం ప్రసాద్ జిల్లా నాయకులు...**




**హుజూరాబాద్, ఆగస్టు 30(పిసిడబ్ల్యూ న్యూస్):** స్థానిక హుజురాబాద్ జమ్మికుంట ఏరియా పార్టీ ముఖ్య సమావేశం పిడిఎస్యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. పార్టీ జిల్లా నాయకులు జిందం ప్రసాద్ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను కాలయాపన లేకుండా వెంటనే అమలు చేయాలని కోరుతున్నాం రేషన్ కార్డులు కొత్త ఇండ్లు పెంచిన పింఛన్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు భవన నిర్మాణ కార్మికుల సమస్యలు బీడీ వర్కర్స్ నేను కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి అని అన్నారు. విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియా ల్మెంట్స్ వెంటనే ఇవ్వాలి గ్రామాలకు నిధులు కేటాయించి గ్రామాలను అభివృద్ధి చేయాలి అదేవిధంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి కార్పొరేట్ శ్రీ చైతన్య నారాయణ విద్యాసంస్థల ఫీజులను నియంత్రించాలి ఈ కార్యక్రమంలో సునీల్, రాజయ్య,రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# డబ్బాలో దాచుకున్న డబ్బులు మాయం చేసిన దొంగలు



**నర్సింహులపేట, ఆగస్టు 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** నర్సింహులపేట మండలం పత్ని తండా గ్రామనికి చెందిన గూగులోత్ రాందాస్ లింగయ్య, తేది:29.08.2024న తన దగ్గర ఉన్న రూ.2,69,000/- లను తన ఇంట్లో రెండు చిన్న చిన్న టిఫిన్ డబ్బాలలో పెట్టి బయటికి వెళ్ళి తిరిగి ఇంటికి రాగా, ఇంట్లో డబ్బులు ఉన్న డబ్బాలను పగలగొట్టి డబ్బులను దొంగలించుకొని వెళ్లినట్లు తెలిసింది. తను బయటకు వెళ్లేటప్పుడు అతని పొరుగున నివాసం ఉండే భూక్య సుమన్, మరియు భూక్య లచ్చు, అతని ఇంటి వద్ద ఉన్నారని తెలిపి, వాళ్ళ మీద అనుమానం ఉందని వ్యక్త పరిచి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. పై నివేదిక ఆధారంగా నర్సింహులపేట పోలీస్ వారు కేసు నమోదు చేసి, క్లూస్ టీం నీ పిలిపించి , దర్యాప్తు చేపట్టారు. ఫిర్యాదు లో ఫిర్యాదుదారుడు పైన తెలిపిన వారిపై అనుమానం ఉందని పేర్కొనగా, పోలీస్ స్టేషన్ కు పిలిపించి విచారించడం జరిగింది.

# సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహక దినోత్సవం

● తెలంగాణ రాష్ట్ర స్థాయిలో వాణిజ్య పనుల శాఖ ఉద్యోగులు నల్లబ్యాడ్జిల్లా నిరసన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిన బాధ్యత

● తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఉద్యోగులకు పిలుపు...



**కరీంనగర్ రూరల్, ఆగస్టు30(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర స్థాయి జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ మరియు సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు పిలుపుమేరకు సెప్టెంబర్ ఒకటో తేదీన పెన్షన్ విద్రోహక దినోత్సవం సందర్భంగా తెలంగాణ వాణిజ్య పనుల శాఖ ఉద్యోగ సోదరులు సోదరులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమానికి విజయవంతం చేయవలసిన బాధ్యత వాణిజ్య పనుల శాఖలో పనిచేసే ప్రతి ఒక్క ఉద్యోగి పై ఉందని తెలంగాణ రాష్ట్ర వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ వాణిజ్య పనుల శాఖ ఉద్యోగులకు పిలుపు చారు తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లా కలెక్టర్ల కార్యాలయాల ఆవరణంలో జిల్లా జిల్లా స్థాయి జేఏసీ పిలుపుమేరకు అన్ని ప్రభుత్వ శాఖ ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమానికి విజయవంతం చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్ని శాఖల ఉద్యోగులకు పిలిపించారు జిల్లాలో ఉన్న ఉద్యోగులు జిల్లా స్థాయిలో రెవెన్యూ డివిజన్ స్థాయిలో ఉన్న ఉద్యోగులు రెవిన్యూ డివిజన్ కార్యాలయ ఎదురుగా మండలాలలో పనిచేస్తున్న అన్ని శాఖలకు సంబంధించిన ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లు ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని తెలంగాణ జేఏసీ ఇచ్చిన పిలుపును విజయవంతం చేయాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ పిలిపించారు జేఏసీలో భాగ్య సామ్యులైనటువంటి ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల కార్మిక సంఘాలు తప్పకుండా కార్యక్రమానికి తమ వంతు బాధ్యతగా మరియు స్వచ్ఛందంగా హాజరై తమ గొంతును వినిపించి ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికుల ఐక్యతను చాటి చెప్పే విధముగా ప్రభుత్వానికి తమ గో డును వినిపించుకునే విధంగా కార్యక్రమానికి విజయవంతం చేయాలని ఉద్యోగ సోదరులు నల్ల బ్యాడ్జ్ తో పాటు నల్ల టీషర్టులను కూడా వేసుకొని కార్యక్రమంలో పాల్గొనాలని ఉద్యోగులకు ఉపాధ్యాయులకు పెన్షన్ కార్మికులకు తెలంగాణ రాష్ట్ర వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ పిలుపు ఇచ్చారు.

# నాలుగు రోజుల్లో ఓరియంట్ కాలనీకి రానున్న దేవాపూర్ హైదరాబాద్ సూపర్ లగ్జరీ బస్సు

● హైదరాబాద్ సూపర్ లగ్జరీ బస్సులు కాలనీకి అనుమతించాలని మంచిర్యాల డిఎంను కోరిన పిసిడబ్ల్యూ న్యూస్ జర్నలిస్ట్ మనోహర్ స్వామి



**కాసిపేట మండల ప్రతినిధి, ఆగస్టు 30(పిసిడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల నుండి దేవాపూర్, హైదరాబాద్ వస్తున్న సూపర్ లగ్జరీ బస్సు 2007లో ప్రారంభమైన విజయవంతంగా ప్రయాణం కొనసాగుతూనే ఉంది. కరోనా సమయంలో అప్పటి పరిస్థితులను బట్టి ఓరియంట్ సిమెంట్ కర్మాగారం గేటు వరకే నడిపించారు. అప్పటి నుండి ఈరోజు వరకు హైదరాబాద్ బస్సును కాలని వరకు అనుమతించాలని మంచిర్యాల డిపో మేనేజరును ఎవరు కోరలేదని అన్నారు. ఎంతోమంది కాలనీవాసులు,మహిళలు, వృద్ధులు వారి లగేజీతో అనేక అవస్థలు పడుతున్నామని పి సీ డబ్ల్యూ న్యూస్ జర్నలిస్ట్ మనోహర్ స్వామికి కాలనీవాసులు విన్నవించగా యాజమాన్యం అనుమతి తీసుకొని మంచిర్యాల డిపో మేనేజర్ వద్దకు శనివారంవెళ్లి దరఖాస్తులు రాసి ఇచ్చి అనుమతించాలని కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన డిపో మేనేజర్ రెండు రోజులలో గేటు నుండి కాలనీకి అనుమతి ఇస్తామని అన్నారు. ఈ విషయం తెలుసుకున్న కాలని వాసులు అందరూ ప్రత్యేక ధన్యవాదాలు డిపో మేనేజర్ తెలిపారు.

# క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తాయి..

**జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు ముఖ్య అతిథిగా చైర్మన్ జంగా రాఘవ రెడ్డి**









**హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** క్రీడలు శారీరక దృఢత్వమే కాకుండా మానసిక దృఢత్వం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు స్నేహాభావాలు పెంపోందిస్తాయని తెలంగాణ కో–ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ లిమిటెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి అన్నారు. హైదరాబాద్ హబ్సిగూడ లోని సెయింట్ జోసెఫ్ స్కూల్ లో జరిగిన ఐ సి ఎస్ సి ఈ జాతీయ స్థాయి ఖో ఖో పోటీలకు ముఖ్య అతిథిగా తెలంగాణ కో–ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ లిమిటెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి హాజరయ్యారు. యావత్ భారతదేశం నుండి దాదాపుగా 30 జట్లు పాల్గొన్నాయి.ఈ సందర్భంగా జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ.. నేటి యువత మొబైల్ ఫోన్లో ఆటలు ఆపి క్రీడామైదానాలలో నిత్యం తర్ఫీదు పొంది తల్లిదండ్రులు, రాష్ట్ర, దేశానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు.



# జిల్లాలోని అన్ని వసతీ గృహాలలో విద్యార్థిని విద్యార్థులకు షెడ్యూల్ ప్రకారంవైద్య పరీక్షలు చెపట్టాలి

● సీజనల్ వ్యాధుల నియంత్రణపై అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి మెడికల్ క్యాంపులు నిర్వహించాలి ● వన మహొత్సవం లక్ష్యాలను పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలి ● మహిళా శక్తి పథకం అమలుకు పకడ్బందీ చర్యలు ● జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్





**మహబూబాబాద్ జిల్లా, ఆగస్టు 30(పిసిడబ్ల్యూన్యూస్):** శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి జిల్లాలోని అన్ని మున్సిపల్ కమిషనర్లు,ఎంపిడిఓలు, మెడికల్ ఆఫీసర్లు,వార్డెన్లు, సంబధిత అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విషజ్వరాలు ఎక్కువగా నమోదు అయ్యే గ్రామాలు, పట్టణాల్లో, వార్డుల్లో ప్రత్యేక మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, ఎస్సి, ఎస్టీ, బీసీ, గిరిజన, మైనార్టీ, అన్ని సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు షెడ్యూల్ ప్రకారం వారం రోజులకు ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రజలకు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. మున్సిపల్ పరిధి, పట్టణ పరిధి లలో ప్రతిరోజు ఉదయం సానిటేషన్, ఫాగింగ్, పరిశుభ్రత, విష జ్వరాల నియంత్రణపై తనిఖీలు నిర్వహించి నివేదికలు సమర్పించాలన్నారు.వనమహొత్సవం కార్యక్రమంలో భాగంగా వివిధ మండలాలకు కేటాయించిన ప్లాంటేషన్ లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా శక్తి పథకం అమలుకు సంబంధిత అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డి ఆర్ డి ఓ మధుసూదన్ రాజు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్, డిపిఓ హరిప్రసాద్, జిల్లా వెల్ఫేర్ అధికారిని వరలక్ష్మి, బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, సిపిఓ సుబ్బారావు, ఏ డి ఎస్ ఎల్ ఆర్ నరసింహమూర్తి, డీడీ గ్రౌండ్ వాటర్ సురేష్, డి ఏ ఓ విజయనిర్మల, డిహెచ్ఎస్ఓ మరియన్న, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సైదులు, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**రామడుగు, ఆగస్టు 30(పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండల కేంద్రంలోని మండలం సంబంధించిన 283 లబ్ది దారులకు 7070527 రూపాయల విలువ గాల ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను రైతు వేదిక కేంద్రంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అందచేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్ రామడుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మర వేణి తిరుపతి ఎమ్మార్వో వెంకటలక్ష్మిఎంపీడీవో రాజేశ్వరి ఎస్సై సురేందర్ ఇంచార్జ్ అనిల్ కుమార్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజల శ్రీనివాస్ గౌడ్ కాడే శంకర్ కోల రమేష్ కరీంనగర్ జిల్లామహిళా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి సీనియర్ నాయకులు మండలమైనార్టీ అధ్యక్షులు ఆసిఫ్ మాజీ కో ఆప్షన్ సలా వుద్దీన్ నీలం లక్ష్మణ్ కంకణాల శీను కట్ల శంకర్ గోపాల్ తడగొండ లక్ష్మణ్ హనుమంతు మాజీ ఎంపీపీ నర్సింగరావు శుక్రుద్దీన్ సోషల్ మీడియాకోఆర్డినేటర్ జవ్వాజిఅజయ్ సుధీర్ కర్ణ శీను నూనె సత్యం వెంకటేష్ లక్ష్మణ్ మల్లేశం మహేష్ భువన్ అంజయ్య రవీందర్ వేణు శేఖర్ రాజేష్ మారుతి అజయ్ మధు శివ విజేందర్ యూత్ కాంగ్రెస్ నాయకులు మేకల స్వామి శ్రావణ్ వినయ్ రాజు అభి శేఖర్ మండల ముఖ్య నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు ఎన్ ఎస్ యు ఐ యూత్ కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియా కోఆర్డినేటర్లు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పదవి విరమణ కార్యక్రమం



**చిట్యాల, ఆగస్టు 29(పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం జూకల్ గ్రామానికి చెందిన వీరగంటి రవీందర్ చిట్యాల లోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలతో పాటు వివిధ పాఠశాలలో 18 సంవత్సరాలు పాటు ఉపాధ్యాపదవీ కొనసాగించారు.వారి పదవీ విరమణ కార్యక్రమం సందర్భంగా జూకల్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 2009–10 బ్యాచ్ తరుపున విద్యాబుద్దులు నేర్పిన గురువు కి చివరి సారిగా సన్మానించి వారి ఆశీర్వాదం తీసుకోని మనస్ఫూర్తిగా పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# సెప్టెంబర్ 1న వడ్డేపల్లిలో ఘనంగా పోచమ్మ బోనాలు

**- మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**



**హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 30 (పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా వడ్డేపల్లి పోచమ్మ తల్లి బోనాల పండుగను అంగరంగ వైభవంగా ఆదివారం రోజున నిర్వహించనున్నట్లు మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ తెలిపారు. శుక్రవారం వడ్డేపల్లి గ్రామ పెద్దలు, కుల సంఘాల ప్రతినిధులతో వడ్డేపల్లి పోచమ్మ దేవాలయం ప్రాంగణంలో సమావేశం నిర్వహించారు.అనంతరం మాట్లాడుతూ.. గ్రామ దేవతల చల్లని దీవెనలు ప్రజలందరి పై ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలందరూ సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని ఆనవాయితీగా బోనాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. బోనాల పండుగ సందర్భంగా పలారాల బండి ఊరేగింపు సైతం ఉంటుందని తెలిపారు. పోతురాజుల విన్యాసాలు డప్పు చప్పుల మధ్య పోచమ్మ వారికి బోనాలను సమర్పిస్తామని అన్నారు. కులాల కతీతంగా మతాలకతీతంగా పార్టీలక తీతంగా బోనాల పండుగలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బోనాల పండుగ నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అరుణ శ్రవణ్ కుమార్, రాజన్న, రాంబాబు, సమ్మయ్య, నవీన్, సతీష్, కుమారస్వామి, బిక్షపతి, వెంకన్న, కోటి, రమేష్, సంపత్ రెడ్డి , రవీందర్, రామ్ చందర్, గణేష్, సురేష్, రవి, నాగరాజు, సంతోష్, సంపత్, ఐలయ్య, మహేందర్, శ్రీను, మల్లన్న, రాము, కుమారస్వామి, అనిల్, విపుల్, శ్రీధర్, వేణు, కిషోర్, అశోక్, క్రాంతి, రాకేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకరూప జానపద గీతాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి....

**హైదరాబాద్, ఆగస్టు30(పిసిడబ్ల్యూ న్యూస్):** 2021 చరణాలతో కూడిన ప్రపంచంలోనే అతిపెద్ద జానపద గీతాన్ని రచించిన తెలంగాణ జానపద కళాకారుడు డాక్టర్ పత్రి కుమారస్వామిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. "2021 చరణాలతో అతిపెద్ద పాట" పుస్తకరూప జానపద గీతాన్ని సచివాలయంలో ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. 5 వేల చరణాలతో కూడిన మరో పాట కూడా పూర్తయి పుస్తకం రూపంలో ముద్రణ దశలో ఉన్నట్టు ఈ సందర్భంగా రచయిత తెలిపారు.



# రోడ్డుకు మరమ్మత్తులు చేసిన పోలీసులు

**తొర్రూరు ప్రతినిధి, ఆగస్టు 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్ నుంచి కోదాడ క్రాస్ రోడ్డు వరకు వెళ్లే మార్గంలో ప్రధాన రహదారిపై గుంతలు ఏర్పడడంతో ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. దీంతో శనివారంరూరల్ పోలీసులు రోడ్డుపై ఏర్పడ్డ గుంతలకు మరమ్మత్తులు చేపట్టారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులే స్వయంగా రోడ్డుకు మరమ్మతులు చేయడం పట్ల వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.



# 170 నుండి 300 రోజులు వాటర్ లిఫ్ట్ చేసే విధంగా జీవో జారీ చేయాలి

**● 300 రోజులు నీటిని లిఫ్ట్ చేయడం ద్వారా 60టిఎంసిలను సేకరించవచ్చు ● భూ సేకరణపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించి వెంటనే కావలసిన భూసేకరణ పనులను పూర్తి చేయాలి ● దేవాదుల కాల్వ పనులు, టన్నెల్ మనులు త్వరితగతిన పూర్తి చేయాలి..**

**హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 30 (పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రస్తుతం దేవాదుల ప్రాజెక్టు ద్వారా 170 రోజుల వరకు నీటిని లిఫ్ట్ చేసుకునే విధంగా ప్రభుత్వం అనుమతి ఉందని, దీని ద్వారా 38 టీఎంసీ ల వరకే నీటిని లిఫ్టు చేసుకునే అవకాశం ఉందని స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం వద్ద దేవాదుల పంపింగ్ స్టేషన్ ను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలతో కలసి మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సందర్శించారు. అనంతరం ప్రాజెక్టు ఇంటెక్వెల్, పంప్ హౌస్ ను పరిశీలించారు. దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేయడంపై అధికారులతో మంత్రులు, ఎమ్మెల్యేలు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం సాగునీరు ప్రాజెక్టులకు అత్యధిక ప్రాధాన్యత నిస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. అందులో భాగంగానే దేవాదుల ప్రాజెక్టు ను ప్రాధాన్యతగా గుర్తించి, త్వరితగతిన పూర్తి చేయాలనే సంకల్పంతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న మంత్రులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి కృతజ్ఞతలు తెలియజేశారు. సమ్మక్క సారలమ్మ బ్యారేజ్ పూర్తయినందున దేవాదుల పంప్ హౌస్ వద్ద 365 రోజుల నీటి లబ్యత ఉందని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలకు సాగునీరు అందించేందుకు 300 రోజులు లిఫ్ట్ చేసుకునే విధంగా ప్రభుత్వం





నుండి జీవో ఇప్పించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి కోరారు. దీంతో దేవాదుల ఆయకట్టు కింద ఉన్నటువంటి పూర్తి ఆయకట్టు 5.57 లక్షల ఎకరాలకు కావలసిన 60 టిఎంసి ల సాగు నీరు అందించవచ్చని స్పష్టం చేశారు. దేవాదుల ప్రాజెక్టుకు ఇంకా 3వేల ఎకరాల భూ సేకరణ చేయవలసి ఉన్నందున సెక్రటరీ స్థాయి అధికారులతో రివ్యూ చేపట్టి త్వరితగతిన భూసేకరణ పనులు జరిగేలా చూడాలని కోరారు. ప్రస్తుతం ఫేజ్ 3 ద్వారా రామప్ప వరకు నీటిని లిఫ్ట్ చేస్తున్నామని తెలిపారు. రామప్ప నుండి ధర్మసాగర్ కు ధర్మసాగర్ నుండి పై రిజర్వాయర్లకు వాటర్ వెళ్లాలంటే టన్నెల్ ను ఉపయోగించాలని అన్నారు. అందుకు ధర్మసాగర్ వద్ద టన్నెల్ పనులు పూర్తి చేయాలని అన్నారు. దేవాదుల ప్రాజెక్ట్ లో భాగంగా స్టేషన్ ఘనపూర్ రిజర్వాయర్ నుండి నవాబుపేట రిజర్వాయర్ వరకు ఫేజ్-2లో 31 కిలోమీటర్ల మేర మెయిన్ కెనాల్ ద్వారా స్టేషన్ ఘనపూర్ రిజర్వాయర్ కింద 28,800 ఎకరాలు, చెన్నూర్ రిజర్వాయర్ కింద 25,200 ఎకరాలు, నవాబుపేట రిజర్వాయర్ కింద 53,400 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందాల్సి ఉండగా గతంలో భారీ వరదల వల్ల మరియు లైనింగ్ లేకపోవడం వల్ల మెయిన్ కాలువలో పూడిక చేరినందున పూర్తిస్థాయి నీరు అందించ లేకపోతున్నామని తెలిపారు. అలాగే స్టేషన్ ఘనపూర్, పాలకుర్తి, ఆలేరు నియోజకవర్గాల్లోని 1,07,400 ఎకరాల ఆయకట్టుకు నీరందుతుందని వివరించారు. ధర్మసాగర్ రిజర్వాయర్ నుండి ఆర్ఎస్ ఘనపూర్ కు గండిరామారానికి లిఫ్ట్ చేస్తున్నారు. ధర్మసాగర్ సౌత్ కెనాల్ కింద ఉన్నటువంటి డిస్ట్రిబ్యూ టరీస్, మెయిన్ కాలువల్లో ఉన్నటువంటి పూడిక మరియు జంగిల్ క్లియరెన్స్ పనుల కారణంగా స్టేషన్ ఘనపూర్ మరియు వర్ధన్నపే ట నియోజక వర్గలకు సరిగా నీరు అందడం లేదని, వెంటనే పనులకు మంజూరు ఇవ్వాలని కోరారు. దేవాదుల ప్రాజెక్టులో భాగంగా 10 సంవత్సరాల క్రితం పూర్తయిన కెనాల్ కాల్వలు పలు చోట్ల పూర్తిగా పూడుకు పోయిందున పూడిక తీత పనుల పూర్తి చేస్తే పాత ఆయకట్టుకు నీరు అందుతుందని తెలిపా రు. ఇట్టి పనులను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని గతంలో తవ్వబ డిన కాలువల అన్నింటిని మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపిన పలు అంశాలపై సానుకూలం గా స్పం దించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 300 రోజుల వాటర్ లిఫ్ట్ చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు తెలియజేశారు. దీంతో పాటు టన్నెల్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారు లను ఆదేశించారు. 2026 మార్చి వరకు దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయాలని మంత్రి అధికారులు ఆదేశించారు.

# మార్చి, 2026 నాటికి దేవాదుల ప్రాజెక్ట్ పూర్తి చేస్తాం..

**● రాష్ట్ర ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత క్రమంలో దేవాదుల ప్రాజెక్ట్ ● తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరు అందించేందుకు ప్రణాలికలు.....**

**● తుది దశకు చేరుకున్న ఫేస్-3 పనులు ● 1100 కోట్లతో కాలువలలో పూడిక తీత, జంగల్ క్లియరెన్స్ ● 2 వేల 947 ఎకరాల భూసేకరణకు గ్రీన్ సిగ్నల్ ● 20 పంప్ హౌజ్ లు పూర్తి ● త్వరితంగా భూసేకరణ కు ప్రత్యేక ఐఏఎస్ అధికారి**





**హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతలో దేవాదుల ప్రాజెక్ట్ మార్చి, 2026 నాటికి పూర్తి చేసి ప్రారంభిస్తామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం బేగంపేట విమానాశ్రయం నుండి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ములుగు జిల్లా జె చొక్కారవు దేవాదుల ప్రాజెక్టుకు చేరుకోగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సితక్క, శాసనమండలి డెప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, ఎస్పీ శబరిష్, శానసభ్యులు పుష్పగుచ్చాలు అంధించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దేవాదుల ఇంటెక్ పంప్ హౌస్ ను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం దేవాదుల ప్రాజెక్టు పంపింగ్ స్టేషన్ వద్ద దేవాదుల ప్రాజెక్టు, సమ్మక్క సాగర్ ప్రాజెక్ట్ పనుల పురోగతి పై జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కతో కలసి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు, ఏజెన్సీ లతో శుక్రవారం ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం జె. చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు వద్ద సమాచార పౌర సంబంధాల శాఖ, రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ -శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క), శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్,నీటి పారుదల శాఖ సెక్రెటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఎమ్మెల్యేలతో కలిసి ప్రాజెక్టుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ నిర్మాణ పనులను సంబంధిత అధికారులను పవర్ ప్రజెంటేషన్ ద్వారా తెలుసుకోవడమే కాకుండా గోదావరి జలాల తరలింపు, వారి నియోజక వర్గాల్లో నీటిపారుదల కు సంబంధించిన ప్రాజెక్టు ల, కాలువల పెండింగ్ పరిస్థితులపై ఆయా శాసన సభ్యుల అభిప్రాయాన్ని తెలుసుకొని, ఆయా ప్రాజెక్టు లపై కూలంకషంగా సమీక్షించి సమర్ధవంతంగా నిర్వహించుటకు అధికారులకు మంత్రి దిశా నిర్దేశం చేశారు. సమీక్ష సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ దట్టమైన అటవీ ప్రాంతంలో సమీక్ష సమావేశం నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు. 2008 సంవత్సరం శిలాఫలకం వేయబడ్డ దేవాదుల ప్రాజెక్టును 2026 సంవత్సరం మార్చి లోపు పూర్తి చేసి ప్రాజెక్టును ప్రారంభించి గోదావరి జలాలతో ఉమ్మడి వరంగల్, నల్గొండ, కరీంనగర్ ప్రాంతాలను సస్యశ్యామలం చేస్తామని అన్నారు. దేవాదుల ఎత్తిపోతల పథకం పూర్తిచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతలో పెట్టింది, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరు అందించాలన్న రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు నీటి పారుదల శాఖ పనులను నాణ్యతతో యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. నిర్దేశిత గడువులోగా దేవాదుల పూర్తి చేసి 5 లక్షల 57 వేల ఎకరాల కు నిరందిస్తామని అన్నారు. సమ్మక్క సాగర్ బ్యారేజి కట్టడం వల్ల 300 రోజుల పాటు 60 టిఎంసీ ల సాగునీరు ఎత్తిపోతల ద్వారా అందిస్తామని అన్నారు. దీని ద్వారా వరంగల్, హన్మకొండ, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, జనగామ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలు సస్యశ్యామలం అవుతాయన్నారు. చతిస్గడ్ ప్రభుత్వాన్ని ఒప్పించి ఎన్ ఓ సి సేకరించి సమ్మక్క సాగర్ బ్యారేజ్ లో నీరు నిల్వ చేస్తామన్నారు. దేవాదుల ప్రాజెక్టునకు సంబంధించిన పెండింగ్ బిల్లులు గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లిస్తామన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్ట్ పెండింగులో ఉన్న భూ సేకరణ కోసం ఇరిగేషన్ శాఖ బలోపేతం కోసం 700 మంది సహాయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లను, 18 వేల లక్షర్ లను ఔట్ సోర్సింగ్ పై నియమించామని తెలిపారు. మొత్తం మూడు దశల్లో నిర్మాణం పూర్తి చేయాలన్న ప్రణాళికతో మొదలు పెట్టిన ఈ ప్రాజెక్టు ఇప్పటికే భూ సేకరణతో సహా 91% పనులు పూర్తి అయినాయి. మిగిలిన పనులు పూర్తి చేసి 2025 మార్చి నాటికి 89 వేల 312 ఎకారాల కొత్త ఆయాకట్టుకు నీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. 2004 -05 లో అప్పటి ప్రభుత్వం 6016 కోట్ల అంచనా వ్యయంతో మొదలు పెట్టిన ఈ ప్రాజెక్టును కాలక్రమంలో పేజ్-2, ఫేజ్-3 లుగా విస్తరించడంతో 17 వేల 500 కోట్లకు పెరిగింది. ఇప్పటి వరకు 14 వేల 188 కోట్ల ఖర్చు తో ప్రాజెక్టు నిర్మాణం పనులు తుది దశకు చేరుకున్నాయని అన్నారు. మొత్తం భూసేకరణ 33 వేల 224 ఎకరాలుగా నిర్ణయించగా ఇప్పటివరకు 30 వేల 268 ఎకరాలను సేకరించినారు. మరో 2 వేల 957 ఎకరాల భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మొదటి దశలో 3 రిజర్వాయర్ లు, 4 పంప్ హౌజ్ ల ద్వారా 1 లక్షా 24 వేల ఎకరాల ఆయకట్టుకు 350 క్యూసెక్కుల నీరు అందించినారు. అదేవిదంగా రెండో దశలో 9 రిజర్వాయర్లు, 7 పంప్ హౌజ్ ల ద్వారా 1 లక్షా 93 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించినామన్నారు. తుది దశకు చేరుకున్న మూడో దశ పూర్తి అయిన పక్షంలో 2 లక్షల 40 వేల ఎకరాల ఆయకట్టుకు 10 పంప్ హౌజ్ ల ద్వారా 1750 క్యూసెక్కుల నీటిని విడుదల చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మల్టీ స్టోరేజి ఎత్తిపోతల పథకంగా పేరొందిన ఈ ప్రాజెక్టులో గోదావరి నీటి మట్టం నుండి 469 మీటర్ల ఎత్తుకు నీటిని ఎత్తి పోయనున్నారు. మొత్తం 39.16 టీఎంసీ ల నీటిని ప్రతి సంవత్సరం 170 రోజులు నీటిని ఎత్తిపోయడం జరుగుతుందన్నారు.సమ్మక్క-సారలమ్మ బ్యారేజ్ ద్వార 300 రోజులు 60 టి యం సి ల గోదావరి జలాలను ఉపయోగం లోకి తిసుకోస్తామని, ఉమ్మడి వరంగల్ జిల్లలో ప్రతి ఎకరానికి నీరు అందెల చూస్తామని అన్నారు. 1100 కోట్ల రూపాయలతో కాలువలలో పూడిక తీయుటకు జంగల్ క్లియరెన్స్‌కు ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్‌కొరకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సమీక్షా సమావేశం లో చర్చించిన అన్ని విషయాలను దృష్టిలో ఉంచుకొని సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. నీటి పారుదల శాఖ అధికారులు చిత్త శుద్దితో , నిజాయితీ తో పూర్తి సమర్థత తో పని చేయాలనీ నిరంతరం అందుబాటు లో ఉండాలని తెలిపారు. రాష్ట్ర రెవెన్యు, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ మాట్లాడుతూ.. 2008 సంవత్సరంలో దేవాదుల ప్రాజెక్ట్ కు శంఖుస్థాపన చేయడం జరిగిందని , సుమారు 15 సంవత్సరాలు ఈ ప్రాజెక్ట్ పనులు నత్త నడక గా ఉన్నాయ,ని 2026 మార్చ్ నాటికి అత్యంత ప్రాదాన్యత ఇస్తూ ప్రాజెక్ట్ ను పూర్తి చేస్తామని పేర్కొన్నారు.సుమారు ఇంకా 3 వేల ఎకరాలు భూ సేకరణ చేయాల్సి ఉందని , రైతులను రాజు ను చేయడమే ఉద్దేశ్యం తో ప్రాజెక్ట్ లకు అధిక ప్రాదాన్యత ఇస్తూ అన్ని ప్రాజెక్ట్ లను పూర్తి చేస్తామని తెలిపారు.ఛత్తీస్ ఘడ్ రాష్ట్ర తో ఉన్న సమస్యను పరిష్కరించడం కోసం అధికారులను ఆ రాష్ట్రానికి పంపించడం జరిగిందని అన్నారు.సమ్మక్క సారలమ్మ బ్యారేజ్ స్టోరేజ్ చేసిన నీటిని లిఫ్ట్ చేటడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సితక్క మాట్లాడుతూ.. దేవాదుల ప్రాజెక్టు ద్వారా ములుగు నియోజకవర్గా నికి సాగు నీరు రావడం లేదని, కన్నాయిగూడెం ప్రాంతంలో తుపాకులగూడెం బ్యారేజ్ దేవాదుల బ్యారేజ్ నిర్మాణం కొరకు భూమి కోల్పోయిన రైతులకు మానవీయ కోణంలో ఆలోచించి తగినంత నష్టపరిహారం అందించాలన్నారు. మంగపేట, కన్నాయిగూడెం, ఎటునాగారంలలో కెనాల్స్ పై ఏర్పాటు చేసిన లిస్టులో సరిగా పనిచేయక తాగునీరు అందడం లేదన్నారు. ఆకల ద్వారా నర్సంపేటకు నీరందిస్తూ కొత్తగూడెం కూడా సాగునీరు అందించేలా ప్రణాళిక చేయాలని కోరారు. పేదరికాన్ని తగ్గించడానికి సాగునీరు పెంచడమే పెద్దమ్మ కర్తవ్యమని అన్నారు. రామప్ప నుండి పాకాల పోయే ప్రాంతంలో 6 వేల ఎకరాలకు సాగునీరు అందించుటకు కాలువలు నిర్మించాలని కోరారు. రామప్ప నుండి లక్నవరానికి కెనాల్ మంజూరు చేశారని, కానీ ఇప్పటివరకు భూసేకరణ జరగలేదన్నారు. రామప్ప లక్నవరం లింక్ను త్వరగా పూర్తిచేయాలని మంత్రి సితక్క కోరారు. శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ మాట్లాడుతూ దేవాదుల ఎత్తిపోతల పథకం 15 సంవత్సరాల నుంచి పూర్తి కాకుండా పనులు నత్త నడక కొనసాగాయి కానీ నూతన ప్రభుత్వం ఏర్పాటు జరిగిన అనంతరం సాధ్యమైనంత తొందర్లోనే ప్రాజెక్ట్ లకు అధిక ప్రాధాన్యత ఇస్తూ పూర్తి చేయడం జరిగింది తెలిపారు.సమ్మక్క సారలమ్మ బ్యారేజ్ ద్వారా ఎగువ నుంచి వస్తున్న నీటిని నిల్వ చేస్తూ దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని ఉమ్మడి వరంగల్ జిల్లాలో వివిధ ప్రాంతాలకు మళ్లించడం జరుగుతుందని పేర్కొన్నారు.ప్రాజెక్ట్ నుంచి నీటి మళ్లింపు విషయం లో ఉమ్మడి వరంగల్ జిల్లాను దృష్టిలో ఉంచుకుని సమగ్ర ప్రణాళిక ద్వారా నీటిని అధించాలని అన్నారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ.. సమ్మక్క సారలమ్మ బ్యారేజ్ నిర్మాణం జరిగిన అనంతరం దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని నిరంతరం లిఫ్ట్ చేసే అవకాశం వచ్చిందని అన్నారు. 300 రోజులు నీటిని లిఫ్ట్ చేయడం ద్వారా 6%శీ% టి యం సి ల గోదావరి జలాలను ఉపయోగించుకోవచ్చు.దీని ద్వారా అనేక ప్రాంతాలకు సాగు నీటిని అందుతుందని అన్నారు. 3 వెల ఎకరాల భూసేకరణ చేయాల్సి ఉందని ఫెజ్ 3 లో రామప్ప వరకు గోదావరి నది జలాలను మళ్లించడం జరిగిందని రామప్ప నుంచి ధర్మసాగర్ వరకు ధర్మసాగర్ నుంచి ఇతర ప్రాంతాలకు నీటిని మళ్ళిచాల్సి ఉంటుందని దానికోసం టన్నెల్ ను పూర్తిగా వినియోగించు కోవాలని అన్నారు. ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, దొంతి మాధవరెడ్డి, కె ఆర్ నాగరాజు,గండ్ర సత్యనారాయణ, యశశ్విని రెడ్డి, డాక్టర్ మురళి నాయక్ తమ తమ నియోజకవర్గాల్లో ప్రాజెక్టుల నిర్మాణం, పెండింగ్, కాలువల పూడికతీత, జంగిల్ క్లియరెన్స్ తదితర సాగునీటి సమస్యలు గురించి మంత్రులకు వివరించారు. ఈ సమావేశంలో కలెక్టర్ దివాకర టిఎస్, ఎస్పీ శబరీష్, ఐటీడీఏ పీవో చిత్రమిశ్రా, నీతిపారుదల శాఖ ఈ ఎన్ సి, ఎస్సీ, ఈఈ లు, డి ఇ లు,సంబంధిత శాఖల అధికారులు, ఏజెన్సీలు, గుత్తేదారులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ఎనర్జీతో కల్కి-2 పార్ట్

## - మరో ఆరు నెలల్లో షూటింగ్ ప్రారంభిస్తాం




పాన్ ఇండియా నటుడు ప్రభాస్ కథానాయకుడిగా నాగ్అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన తాజా బ్లాక్ బస్టర్ 'కల్కి'. వైజయంతి మూవీస్ బ్యానర్‌లో వచ్చిన ఈ చిత్రం జూన్ 27న విడుదలై సూపర్‌హిట్ అందుకోవడమే కాకుండా.. ప్రపంచవ్యాప్తంగా దాదాపు రూ.1300 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి రికార్డులను సృష్టించింది. ఇదిలావుంటే ఈ సినిమాకు సీక్వెల్ ఉందని నాగ్ అశ్విన్ ప్రకటించిన విషయం తెలిసిందే. సీక్వెల్‌ను అయితే ప్రకటించారు కానీ ఎప్పుడు మొదలుపెట్ట నున్నారు అనేది మాత్రం వెల్లడించలేదు. అయితే తాజాగా కల్కి 2 సినిమా షూటింగ్‌కు సంబంధించి ఇంట్రెస్టింగ్ అప్‌డేట్‌ను పంచుకున్నారు నిర్మాతలు స్వప్నదత్, ప్రియాంకదత్‌లు. వీరిద్దరూ.. మాస్కో ఇంటర్నేషనల్ ఫిల్మ్ వీక్‌లో పాల్గొని అక్కడి మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ క్రమంలోనే మూవీ అప్‌డేట్‌ను పంచుకున్నారు. ఈ మూవీ షూటింగ్ అప్‌డేట్‌పై నిర్మాత ప్రియంకా దత్ మాట్లాడుతూ.. కల్కి 2 షూటింగ్ మరో ఆరు నెలల్లో మొదలు పెట్టనున్నట్లు చెప్పారు. ఒక్కసారి మూవీ షూటింగ్ స్టార్ట్ అయితే వరుస అప్‌డేట్‌లను ఇస్తాం అని తెలిపారు. స్వప్నా దత్ మాట్లాడుతూ.. మొదటి పార్ట్ కంటే ఈ మూవీ కోసం ఎక్కువగా ఇంట్రెస్ట్‌గా ఉన్నాం. కల్కి నుంచి చాలా నేర్చుకున్నాం. కొత్త ఎనర్జీతో కల్కి 2ను మొదలుపెట్టబోతున్నాం అంటూ చెప్పుకోచ్చింది.

# ఆ వ్యాఖ్యలు పుష్పను ఉద్దేశించి కాదు

## - పవన్ వ్యాఖ్యలపై నిర్మాత రవిశంకర్ క్లారిటీ




ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గత నెల బెంగళూరు పర్యటనలో ఉన్నప్పుడు అడవుల నరికివేతపై సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఇంతకుముందు సినిమాల్లో హీరోలు అడవులని కాపాడేవారు. కానీ ఈరోజుల్లో గొడ్డళ్లు పట్టుకొని, స్మగ్లింగ్ చేయడం అడవులను నరికివేయడం హీరోయిజం అయిపోయింది. నేను ఆ పరిశ్రమలో ఉన్నానని అలోచించుకుంటే అప్పుడప్పుడు బాధగా అనిపిస్తుంటుంది. ఇలాంటివి తగ్గి మళ్లీ అడవుల ప్రాముఖ్యత తెలిసేలా సినిమాలు రావాలని పవన్ కళ్యాణ్ చెప్పారు. అయితే పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు అల్లు అర్జున్‌ను ఉద్దేశించి చేసినవే అంటూ నెటిజన్లు కామెంట్లు పెట్టారు. అల్లు అర్జున్ నటిస్తున్న పుష్ప సినిమాలో గొడ్డళ్లు పట్టుకొని, స్మగ్లింగ్ చేయడం అడవులను నరికివేయడం లాంటివి ఉండడంతో కావాలని వ్యాఖ్యలు చేస్తున్నాడని అల్లు ఫ్యాన్స్ పవన్‌పై విమర్శలు గుప్పించారు.ఇదిలావుంటే తాజాగా ఈ వివాదంపై ఉస్తాద్ భగత్ సింగ్ నిర్మాత రవిశంకర్ క్లారిటీ ఇచ్చాడు. పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు అల్లు అర్జున్ ? 'పుష్ప 2'ను ఉద్దేశించి కాదని క్లారిటీ ఇచ్చారు. పవన్ అలా ఎప్పుడు మాట్లాడరని.. మెగా ఫ్యామిలీ అంతా ఒక్కటే అని చెబుతాడని చెప్పుకోచ్చాడు. ఇక ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా గురించి మాట్లాడుతూ.. ఈ మధ్యే పవన్ కల్యాణ్‌ను కలిశాను. త్వరలోనే 'ఉస్తాద్ భగత్‌సింగ్' షూటింగ్ ప్రారంభిస్తాం. వచ్చే ఏడాది జనవరి నాటికి షూటింగ్ పూర్తి చేయాలి అనుకుంటున్నాం. సెప్టెంబర్ 2 పవన్ బర్త్‌డే నాడు ఓ సర్‌ప్రైజ్ కచ్చితంగా ఉండబోతుంది అంటూ రవి శంకర్ చెప్పుకోచ్చాడు.

# నటుడు నితిన్ భార్య కోసం షూటింగ్‌కు సెలవు



యంగ్ హీరో నితిన్ సక్సెస్, ఫెయిల్యూర్స్ తో సంబంధం లేకుండా సినిమాలు చేసుకుంటూ వెళ్తున్నాడు. చివరిగా నితిన్ మాచర్ల నియోజకవర్గం మూవీతో ప్రేక్షకుల ముందుకి వచ్చారు. ఈ సినిమా డిజాస్టర్ అయ్యింది. కమర్షియల్ యాక్షన్ జోనర్ లో వచ్చిన ఈ చిత్రం ప్రేక్షకులని నిరాశ పరిచింది. నితిన్ చివరిగా భీష్మ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు. అవుట్ అండ్ అవుట్ కామెడీ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ గా ఆ చిత్రం వెంకీ కుడుముల దర్శకత్వంలో వచ్చింది. మరల ఇప్పుడు వెంకీ కుడుముల దర్శకత్వంలో నితిన్ రాబిన్ హుడ్ అనే మూవీ చేస్తున్నాడు. ఇది కూడా కామెడీ అండ్ యాక్షన్ ఎంట్టంల్గ÷నర్ గానే ఉండబోతోంది. శ్రీలీల ఈ చిత్రంలో నితిన్ కి జోడీగా నటిస్తోంది. దీంతో పాటుగా దిల్ రాజు బ్యానర్ లో వేణు శ్రీరామ్ దర్శకత్వంలో తమ్ముడు మూవీ నితిన్ చేస్తున్నాడు. ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది. మారేడుమిల్లిలో కీలక సన్నివేశాలు తెరకెక్కిస్తున్నారంట. కాంతారా ఫేమ్ సప్తమి గౌడ ఈ చిత్రంలో హీరోయిన్ గా నటిస్తోంది. ఇదిలా ఉంటే నితిన్ ఇప్పుడు ఈ సినిమాల షూటింగ్స్ నుంచి రెండు నెలలు బ్రేక్ తీసుకోవాలని అనుకుంటున్నారంట. నితిన్ 2020లో షాలిని కందుకూరిని వివాహం చేసుకున్నారు. ఇద్దరిది ప్రేమ వివాహం. ఇద్దరు కూడా ప్రస్తుతం హ్యాపీ లైఫ్ లీడ్ చేస్తున్నారు. కొంతకాలం క్రితం షాలిని గర్భవతి అయ్యిందంట. ఆమెకి సెప్టెంబర్ లో డెలివరీ డేట్ ఇచ్చారంట. దీంతో రెండు నెలల పాటు భార్యతో స్పెండ్ చేసేందుకు నితిన్ షూటింగ్స్ కి బ్రేక్ ఇవ్వాలని అనుకుంటున్నారంట. రాబిన్ హుడ్ సినిమాని డిసెంబర్ 20న రిలీజ్ చేస్తున్నట్లు మైత్రీ మూవీ మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. తమ్ముడు మూవీని కూడా వీలైనంత వేగంగా ప్రేక్షకుల ముందుకి తీసుకురావాలని అనుకుంటున్నారు. మరి రెండు నెలల పాటు షూటింగ్స్ కి నితిన్ బ్రేక్ ఇస్తే అనుకున్న ప్రకారం వాటిని రిలీజ్ చేయడం కుదురుతుందా అనే ప్రశ్న ఇప్పుడు వినిపిస్తోంది. తమ్ముడు సినిమా షూటింగ్ ఆల్ మోస్ట్ చివరి దశకి వచ్చేసిందని టాక్ వినిపిస్తోంది. రాబిన్ హుడ్ మూవీని ఈ ఏడాదిలో రిలీజ్ చేయడం కష్టం కావచ్చేమో అనే ప్రచారం నడుస్తోంది. డిసెంబర్ లో దిల్ రాజు ప్రొడక్షన్ నుంచి గేమ్ చేంజర్ ప్రేక్షకుల ముందుకి రానున్న నేపథ్యంలో తమ్ముడు చిత్రాన్ని వచ్చే ఏడాదిలోనే ప్లాన్ చేసే ఛాన్స్ ఉందని టాలీవుడ్ వర్గాలలో వినిపిస్తోంది.

# పాట రాసాను.. పాడాను అంటున్న ఫరియా



శ్రీసింహా హీరోగా రానున్న చిత్రం 'మత్తు వదలరా 2' రితేశ్ రానా దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ కామెడీ ఎంటర్‌టైనర్‌లో ఫరియా అబ్దుల్లా కీలక పాత్రలో కనిపించనున్నారు. సెప్టెంబర్ 13న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. ఈనేపథ్యంలో తాజాగా దీని టీజర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈసందర్భంగా మీడియాతో మూవీ టీమ్ ముచ్చటించింది. 'నేను వర్క్ చేసిన టీమ్‌లలో ఇది బెస్ట్. షూటింగ్ చాలా సరదగా జరిగింది. ఈ సినిమా కోసం నేను ఓ పాట రాశాను. దాన్ని నేనే పాడి కొరియోగ్రఫీ చేశాను. కొత్తగా ఉంటుంది. ఎంజాయ్ చేస్తారు' అని ఫరియా అన్నారు. 'మత్తు వదలరా'తో నేను ఇండస్ట్రీకి వచ్చాను. 5 ఏళ్ల తర్వాత దాని సీక్వెల్‌కు వర్క్ చేయడం చాలా ఆనందంగా ఉంది. ఇలాంటి సినిమాలు తక్కువగా వస్తుంటాయి. ఫస్ట్ పార్ట్‌కు థియేటర్‌లోనే కాకుండా ఓటీటీలోనూ మంచి ఆదరణ లభించింది. దీని సీక్వెల్‌ను అలానే ఆదరిస్తారని ఆశిస్తున్నా' అని కాలభైరవ చెప్పారు. మొదటిభాగం అంచనాలకు మించి విజయం సాధించిందని శ్రీసింహా ఆనందం వ్యక్తంచేశారు.

# ఐశ్వర్యతో ఆన్‌స్క్రీన్ బాగా ఉంటుంది: విక్రమ్



విక్రమ్ నటించిన తాజా చిత్రం 'తంగలాన్' సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో బాలీవుడ్ నటి ఐశ్వర్యరాయ్ తో వర్కింగ్ గురించి విక్రమ్ స్పందించారు. ఆమె తనకు మంచి మిత్రురాలన్నారు. ఆమె కంటే ఎక్కువగా అభిషేక్ బచ్చన్‌తోనే తనకు మంచి అనుబంధం ఉందని చెప్పారు. తమ కాంబోలో వచ్చిన రెండు చిత్రాల్లోనూ ముగింపు బాధాకరంగా ఉంటుందని ఆయన తెలిపారు.'అభిషేక్ బచ్చన్ నాకు క్లోజ్ ఫ్రెండ్. దానివల్ల ఆయన కుటుంబసభ్యులతోనూ నాకు మంచి అనుబంధం ఉంది. ఐశ్వర్యరాయ్ మంచి మిత్రురాలు. ఆమె గొప్ప నటి. మా మధ్య చక్కని ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీ ఉంది. సినీప్రియులు దానిని ఆస్వాదిస్తుంటారు. ఇప్పటివరకూ మా కాంబోలో 'రావన్', 'పొన్నియిన్ సెల్వన్' చిత్రాలు వచ్చాయి. ఆయా చిత్రాల్లో మా పాత్రల ప్రేమకథకు సరైన ముగింపు ఉండదు. రెండు చిత్రాల్లోనూ ఆమె వేరే వ్యక్తి భార్యగా కనిపిస్తారు. చివరకు నా పాత్ర మృతి చెందుతుంది. అది ఫ్యాన్స్‌ను బాధకు గురిచేస్తుంది. ఇదే విషయంపై దర్శకుడు మణిరత్నంను నేను రిక్వెస్ట్ చేశా. మా ఇద్దరి పాత్రలకు సంతోషకరమైన ముగింపు ఇచ్చేలా ఒకే ఒక్క సినిమా చేయమని అడిగా. దానివల్ల అభిమానులు ఆనందపడతారని చెప్పా' అని విక్రమ్ తెలిపారు. విక్రమ్ – అభిషేక్ బచ్చన్ – ఐశ్వర్యరాయ్ కాంబోలో తెరకెక్కిన తొలి చిత్రం 'రావన్' మణిరత్నం దర్శకత్వం వహించారు. ఈ సినిమా క్లైమాక్స్‌లో విక్రమ్ పాత్ర మృతి చెందుతుంది. ఇదే కాంబోలో ఇటీవల వచ్చిన చిత్రం 'పొన్నియిన్ సెల్వన్' చోళుల వైభవం, ఆ సామ్రాజ్య పతనానికి కారణమైన విషయాలను తెలియజేస్తూ దీనిని రూపొందించారు. ఇందులో ఆదిత్య కరికాలన్‌గా విక్రమ్, నందినిగా ఐశ్వర్యరాయ్ నటించారు. ఇద్దరూ ప్రేమించుకున్నప్పటికీ అనివార్య కారణాల వల్ల నందిని మరో వ్యక్తిని పెళ్లాడాల్సి వస్తుంది. ఆదిత్య కరికాలన్ పాత్ర మృతితో ఈ సినిమా ముగుస్తుంది. 'తంగలాన్' విషయానికి వస్తే.. ఆగస్టు 15న ఈ చిత్రం దక్షిణాదిలో విడుదలై మంచి టాక్ సొంతం చేసుకుంది. ఈనేపథ్యంలోనే శుక్రవారం దీనిని హిందీలో విడుదల చేశారు.

# రజనీకాంత్ 'కూలీ'లో శృతి హాసన్.. ఫస్ట్ లుక్ రిలీజ్

సూపర్ స్టార్ రజనీకాంత్, తమిళ అగ్ర దర్శకుడు లోకేష్ కనగరాజ్ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం 'కూలీ'. సన్‌పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధిమారన్ ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మిస్తుండగా.. తలైవ కెరీర్‌లో ఇది 171వ సినిమా. సౌత్ ఇండియన్ మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ ఈ చిత్రానికి సంగీతం అందించనున్నారు. ఈ చిత్రం ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది.అయితే ఈ మూవీ నుంచి ఒక్కొక్క పాత్రను మేకర్స్ రివీల్ చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే మలయాళ నటుడు, మంజుమ్మెల్ బాయ్స్ ఫేం సౌబిన్ షాహిర్ కీలక పాత్రలో నటించబోతున్నట్లు ప్రకటించిన చిత్రబృందం గురువారం అక్కినేని నాగార్జున సైమన్ అనే పాత్రలో నటిస్తున్నట్లు ప్రకటించింది. ఇప్పుడు మరో పాత్రను రివీల్ చేశారు. ఈ సినిమాలో తమిళ నటి శృతి హాసన్ ప్రీతి అనే పాత్రలో నటిస్తున్నట్లు తెలిపింది. ఈ సందర్భంగా ప్రీతి ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది.

